Published from Kadapa

ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న కలెక్టర్ కె.వెట్రి సెల్వి

కడప KADAPA | సంపుటి:01 | సంచిక:171 | ఆదివారం | మే 18, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-
Vol.No.01 | Issue No.171 | Sunday | 18 May 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



# కౌతాగోడలు పదిలమేనా..?

*వంద సంవత్సరాలు అయినా శిథిలావస్థకు రాలేదా...!
*పట్టణ ప్రణాళిక శాఖ పూర్తిగా పరిశీలన చేసిందా...
*ఇంకెన్ని సంవత్సరాలైన ఉండొచ్చని నిర్ధారించారా...
*ఆ నిర్మాణం గట్టిదయితే పర్వాలేదు...
*ఓట్టిదయితే పోయే ప్రాణాలెన్నో...
*వందలాది మంది వస్తుంటారు..పోతుంటారు...
*ప్రమాదం జరిగితే వచ్చే పోయేవారికి ప్రమాదం వస్తే...
*పాటల మాటున ఎన్నో పొరపాట్లు జరిగాయి...
*సిగపట్లకు నిలయంగా ఇప్పటికే పేరుంది...
*ఇంకా బైటికి రానివి ఎన్నో మరెన్నో ఉన్నాయి...
*ఆ కౌతా లో మాజీ తాజా ప్రభుత్వ అధికారులూ ఉన్నారు...
*ప్రభుత్వాలు పురాతన భవనాల్లో ఉండద్దని అంటున్నారు...
*వాతావరణం మార్పు ..అకాల వర్షాలుకు అప్రమత్తం అంటున్నా...
*శతాబ్దం దాటుతున్న ఈ సత్రం నిర్మాణలలో నివాసం నిశ్సలమేనా...
*నాటే జేసీ పరిశీలన రిపోర్ట్ అంతా లోపభూయిష్ట మేనా...
*మున్సిపల్ అధికారుల పరిశీలన చేసిందెప్పుడు..నిర్ధారించిదేమిటీ...
*అంతా బాగుంటే ఓకే లేదంటే ...?
*కళాకారుల ప్రాణాలతోతో చెలగాటమేల..
*అద్దెల కోసం అన్యాయం చేయడం లేదుగా...
*ధర్మసత్రంలో అన్నీ ధర్మాంగానే ఉన్నట్లేనా...
*ఓ దేముడా... ఈ ధర్మసత్రంను ఒక దారిలో పెట్టారా...?

(రామమోహన్ రెడ్డి)

వాతావరణ మార్పులు ముందస్తు రుతు పవనాల కారణంగా కురుస్తున్న అకాల వర్షాలతో ఆకస్మిక వరదలు ,పిడుగులు పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని పాత భవనాల్లో కానీ ,చెట్లు ,శిథిలావస్థకు చేరిన నిర్మాణాల సమీపంలో ఉండకూడదని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. కారణం ప్రస్తుత పరిస్థితుల్లో ఏ నిర్మాణం ఎప్పుడు కూలిపోయి ఎంత మంది దుర్మరణం చెందుతున్నారో ఎవరూ కూడా ఊహించని రీతిలో ప్రస్తుత పరిస్థితిలు ఎదురవ్వడం సర్వసాధారణం అయింది. మారుతున్న పరిస్థితులు దృష్ట్యా వందల సంవత్సరాల నిర్మాణాలు పదిలంగా ఉన్నా పది సంవత్సరాల నిర్మాణాలు కూడా కుప్పకూలి పోతున్నాయి. అది కాలవైపరిత్యమా లేక కలికాలమా ,పొగాలమా అన్నది అర్థం కానీ స్థితిలో ప్రస్తుతం ప్రజలు జీవనం సాగిస్తున్నారు.ఇది అక్షర సత్యం గా నిలుస్తున్నాయి. అయితే శతాబ్దం దాటిన కౌతా గోడలు పదిలంగా ఉన్నాయా..పడిపోతాయా అన్నది నిర్ధారించింది ఎవరూ అన్నది ఇప్పుడు ప్రశ్నర్థకంగా మారింది.

**దీనిపై పూర్తి వివరాలు వచ్చే సంచికలో..**

# నారా వారి లిక్కర్ కమీషన్లు రూ.10 వేల కోట్లు

- మద్యం పాలసీ మాటున చంద్రబాబు, లోకేష్ దోపిడీకి స్కెచ్
- ప్రతినెలా అమరావతిలో చంద్రబాబు కరకట్ట ప్యాలెస్‌కి కమీషన్లు
- ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అరెస్ట్ కుట్రపూరితం
- వైయస్ జగన్ కి అండగా ఉంటే ఓర్చుకోలేకపోతున్నారు
- రాష్ట్రంలో ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లకు రక్షణ లేదు
- అక్రమ కేసులతో ఉన్నతాధికారులను వేధిస్తున్నారు
- ఏపీలో పనిచేయాలంటే భయపడే పరిస్థితి తీసుకొచ్చారు
- వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,ప్రొద్దుటూరు:

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న లిక్కర్ పాలసీ ద్వారా కోట్లాధి రూపాయలు




అక్రమంగా అమరావతి లోని చంద్రబాబు కరకట్ట ప్యాలెస్‌కు చేరుతున్నాయని వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్ర సాద్ రెడ్డి అన్నారు. ప్రొద్దు టూరులో మీడియాతో మాట్లాడుతూ ప్రతిఏటా నారావారి లిక్కర్ కమీషన్లు అక్షరాలా రూ.2, 200 కోట్లు అని అన్నారు. డిస్టిలరీల నుంచి ఏడాదికి రూ.1000 కోట్లు సీఎం చంద్రబాబుకు, లిక్కర్ షాప్‌ల నుంచి ఆయన కుమారుడు నారా లోకేష్‌కు రూ.1200 కోట్లు ముడుపులు అందుతున్నాని వెల్లడించారు. అయిదేళ్లలో ఏకంగా రూ.10వేల కోట్లకు పైగా లిక్కర్ ద్వారా దండుకుంటూ అతిపెద్ద స్కామ్‌ను నడిపిస్తున్న ఘనులు తండ్రీకొడులని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే...ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 40 మద్యం షాపులు, 10 బార్లుంటే, ప్రతినెలా ఒకటో తారీఖున ప్రతి మద్యం షాపు నుంచి ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కి రూ. 70 వేలు, పోలీస్ స్టేషన్‌కి రూ. 30 వేలు అందుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి స్వయంగా వెల్లడించారు.

మిగతా 2లో



# స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

-అక్టోబర్ 2 నాటికి చెత్త లేని పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్
స్వచ్ఛ ఆంధ్ర తోనే నిజమైన స్వర్ణ ఆంధ్ర సాధ్యం
-సీమకు పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం
-హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారుచేస్తాం
రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అంతం చేశాం...
భవిష్యత్తులోనూ ఫ్యాక్షన్ తలెత్తనివ్వం
-ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
-కర్నూలు జిల్లా, పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
-సీ.క్యాంపు రైతుబజార్ సందర్శన అనంతరం రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాటామంతీ
-పాణ్యం నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 50 కోట్లు విడుదల
రూ. 50 లక్షలతో ఉద్యానవన అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

ప్రజాభూమి ప్రతినిధి,పాణ్యం

స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పర్యావరణ పరిరక్షణకు కలిసికట్టుగా కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. తెలుగుదేశం హయాంలో రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని కూకటివేళ్లతో పెకలించివేశామని, భవిష్యత్తులోనూ సీమ గడ్డపై ఫ్యాక్షన్ మాట వినబడనివ్వమని స్పష్టం చేశారు.

మిగతా 2లో

# అన్నిటికీ సిద్ధంగా ఉండాలి

టెలి కాన్ఫరెన్స్‌లో సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

"సోమవారం ఎన్నికలు జరిగే రోజుకు మీరంతా సిద్ధంగా ఉండాలి. ఎన్నికలకు సంబంధించిన అవసరమైన ఏర్పాట్లు ముందే చేసుకొండి. అవసరమైన పేపర్స్ సిద్ధంగా ఉంచుకోవాలి, స్థానిక పరిస్థితులపై అవసరమైన సూచనలు, సలహాలపై రీజనల్ కోఆర్డినేటర్లతో సమన్వయం చేసుకొండి. న్యాయపరమైన అంశాలకు సంబంధించిన అనుమానాలు ఉంటే న్యాయనిపుణుల సలహాలు తీసుకొండి. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వారంతా సిద్ధంగా ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడుతోంది, వాటన్నింటినీ మనం ధీటుగా ఎదుర్కొందాం.అనంతరం పార్లమెంటు నియోజకవర్గాల పార్టీ పరిశీలకులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం అయిన సజ్జల రామకృష్ణారెడ్డి.జూమ్ కాన్ఫరెన్స్‌లో సజ్జల రామకృష్ణారెడ్డి ఏమన్నారంటే..: పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ ఇప్పటికే మీతో నేరుగా సమావేశం అయ్యారు. పార్లమెంటు నియోజకవర్గాల పార్టీ పరిశీలకులుగా మీ బాధ్యతలేంటో విపులంగా చెప్పారు. పార్లమెంటు



నియోజకవర్గాల పరిశీలకులంతా తక్షణమే మీ ప్రాంతాల్లో క్షేత్ర స్థా యిలో కార్యకలాపాలు మొదలుపెట్టాలి. ఆయా పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కీలకంగా వ్యవహరించాలి. మీరు ఆ పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన వ్యక్తి కాదు కాబట్టి నిష్పాక్షిపాతంగా పని చేస్తారన్న నమ్మకంతో పార్టీ మీకు ఈ బాధ్యతలు అప్పగించింది.

జిల్లా అధ్యక్షులతో మమేకమై ఎలాంటి అపోహలకు తావు లేకుండా పని చేయాలి. ప్రాంతీయ సమన్వయకర్తలు విస్తృతమైన ఏరియా బాధ్యతలు చూడాల్సి ఉంది. కాబట్టి వాళ్లు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టడం కష్టతరమవుతుంది. పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులుగా మీరు ఆ బాధ్యతలను చేపట్టాల్సిన అవసరం ఉంది. నియోజకవర్గం అంతా పూర్తిగా పర్యటించి, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలను బలోపేతం చేయాల్సి ఉంది.

నెలలో గరిష్టంగా మీ పార్లమెంటు నియోజకవర్గంలో అందు బాటులో ఉండి పని చేయాలి. మీ పరిధిలో ఉన్న 7 నియోజకవర్గాల గెలుపే లక్ష్యంగా మీరు పని చేయాలి.ఈ క్రమం లో ఎక్కడైనా పార్టీపరమైన ఇబ్బందులుంటే రీజినల్ కోఆర్డినేటర్‌తో చర్చించాలి. ఇంకా సమస్య పరిష్కారం రాకపోతే నా దృష్టికి తీసుకురావచ్చు. అవసరమైతే నేరుగా పార్టీ అధ్యక్షుడి దృష్టికి కూడా తీసుకొచ్చే సౌలభ్యం మీకు ఉంటుంది. మీ మీద గట్టి నమ్మకంతో పార్టీ మీకు ఈ బాధ్యతలు అప్పగిం చింది. ఆ మేరకు చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరం ఉంది.

మిగతా 2లో

ప్రజాభూమి

# అన్నిటికీ సిద్ధంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

మే నెలాఖరు నాటికి మండల పార్టీ కమిటీలు, జూలై నెలాఖరు నాటికి గ్రామ కమిటీలు, అక్టోబరు నెలాఖరు నాటికి బూత్ కమిటీలు పూర్తి చేయాలి. అప్పటికి దాదాపు 18 లక్షల మంది వస్తారు. వారందరికీ డిసెంబరు నాటికి ఐడీ కార్డులు అందించే లక్ష్యంతో పని చేయాలి. వచ్చే ఏడాది ప్లీనరీ నిర్వహించాలనుకుంటున్న నేపథ్యంలో.. ఈ కమిటీల నియామకాలను మనం నిర్దేశించుకున్న గడువు లోపల పూర్తి చేసే దిశగా అందరూ పని చేయాల"ని సజ్జల అన్నారు

# సంపాదకీయం

## ధీరత్వానికి వారసత్వం దీనత్వం..!

## వారసుల అడ్డాలోఝాన్సీ వారసుల కష్టాలు

ఒక జాతిని ఉగ్రరూతలూగించిన వీరమహిళ...ఒంటి చేత్తో విదేశీ ముష్కరులను ఎదిరించి చరిత్రలో నిలిచి పోయిన ధీరవనిత..పౌరుషానికి ప్రతీకగా... ధీరత్వానికి పట్టుగొమ్మగా..మాతృత్వానికి చిహ్నంగా..భారతీయ స్త్రీ ఎప్పటికీ గర్వంగా చెప్పుకునే ఆదర్శ నారీమణిగా పేరు గాంచిన ఝాన్సీ లక్ష్మీభాయి..ఇప్పుడామె వారసులు ఎక్కడ...నెహ్రూ వారసులు ఆయన తర్వాత ఇంకో రెండు తరాల వరకు ఈ దేశాన్ని అప్రతిహతంగా పరిపాలించారు..మరో తరం కూడా ఉవ్విళ్లూరుతున్నా అవకాశం అంది రావడం లేదు..ఇంకా చాలా మంది నాటి నేతల వారసులు ప్రజలు కట్టబెట్టిన పదవులు..ప్రభుత్వాలు సమకూరుస్తున్న సౌకర్యాలు అనుభవిస్తూ మహానేతలుగా చలామణీ అవుతున్నారు..అసలు ఈ దేశమే వర్తమానంలో వారసుల అడ్డాగా విరాజిల్లుతోంది..ఎక్కడ చూసినా ఎవరో ఒక నేత వారసులు ఏదో ఒక రూపంలో పెత్తనం చెలాయిస్తూనే ఉన్నారు.స్వతంత్ర పోరాటం వాసనేతెలియని..ఆ వివరమే ఎరగని ఎందరో స్వతంత్ర ఫలాలను..ప్రయోజనాలను పొందుతూ నిస్సిగ్గుగా బోర విరుచుకు తిరుగుతున్నారు.మరి ఇంతటి ధీరత్వానికి పేరు గాంచిన..సంచలనాలకు కారణమైన ఝాన్సీలక్ష్మీబాయి వంశంలో ఎవరి గురించైనా మనకు తెలుసా...నెహ్రూ కూతురు ఎవరు..ఇందిర..ఆ ఇందిర కొడుకులురాజీవ్..సంజయ్..వైఎస్ రాజశేఖర రెడ్డి కొడుకు జగన్.. కూతురు షర్మిల..కె సి ఆర్ కొడుకుకె టి ఆర్..కూతురు కవిత..కరుణానిధి కొడుకు స్టాలిన్..చంద్రబాబు కొడుకు..లోకేష్.. ప్రస్తుతం మంత్రి..ఇలా మనకి ఎన్ని వివరాలు తెలుసో కదా..మరి ఝాన్సీ వారసుల గురించి..ఎబ్బే...యుద్ధం చేస్తున్నప్పుడు కూడా వదలకుండా చీరకు కట్టుకుని గుర్రంపై తమతో పాటు రణభూమిలో తిప్పినపిల్లాడు..ఝాన్సీ కొడుకు దామోదర రావు..అప్పుడు ఆ పిల్లాడికి ఎనిమిదేళ్లు..అమ్మ ప్రేమతో పాటు ఆమెధీరత్వాన్ని సైతం ఆస్వాదించిన వీరపుత్రుడు..మరి ఇంతటి ఘనచరిత్రకు వారసుడైన.. ఒక మహాసంగ్రామానికి ప్రత్యక్ష సాక్షి అయిన ఆ పిల్లాడు ఆటు తర్వాత ఏమయ్యాడు!? ఇంత కీ అసలు విషయం ఏమిటంటే దామోదర రావు..ఆయన వారసులు ఎవరికీ తెలియని అతి సామాన్యుల్లా ఇండోర్(అహల్యా నగర్)లో సామాన్య జీవితం గడిపారు.ఏ ప్రభుత్వమూ ఆ రాయల్ ఫ్యామిలీ ఆనుపానులు పట్టించుకోని దురవస్థలోఅద్దె కొంపలో నిరుపేద జీవితాన్నీ గడిపింది.మొన్న 2021 వరకు ఇండోర్లోనే కాలం వెళ్లబుచ్చిన ఆ కుటుంబం అటు తర్వాత నాగపూరుకు మకాం మార్చింది.అక్కడ ఝాన్సీలక్ష్మి ఆరవ తరానికి చెందిన పిల్లవాడు ఓ సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు.తమ గొప్ప వారసత్వానికి గుర్తుగా ఆ ఇంట్లో పుట్టే ప్రతి బిడ్డ పేరులో చివర ఝాన్సీవాలే ఉంటుంది.అదిగో..పైన ఫోటోలో నించుని కనిపిస్తున్న ఆయనరాణీ ఝాన్సిలక్ష్మీ భాయి మనవడికి మనవడి కొడుకు..అక్కడ ఆయనతో పాటు ఉన్నది ఆయన భార్య..ఇద్దరు పిల్లలు..నీలం చొక్కా వేసుకుని హుందాగా కనిపిస్తున్న వ్యక్తిఆయన తండ్రి అరుణ్ రావు ఝాన్సీవాలే..మధ్య ప్రదేశ్ విద్యుత్ బోర్డులో అసిస్టెంట్ ఇంజనీరుగా పని చేసి రిటైరయ్యారు.ఇండోర్ ధన్వంతరీ నగర్లో స్వార్జితంతో ఆయనఇల్లు కొనుక్కోగలిగారు.ఝాన్సీలక్ష్మీ కొడుకు దామోదర్ 1906 మే 20నతన 57 సంవత్సరాల వయసులో కన్ను మూసారు.ఆయన వారసుడు లక్ష్మణరావు బ్రిటిష్ వారు ఇచ్చిన 200 రూపాయల ఫించనుతో జీవనం సాగించారు.స్వతంత్రం వచ్చిన తర్వాత భారత ప్రభుత్వం అంత వరకు బ్రిటిష్ వారు ఉండనిచ్చినఇల్లు ఖాళీ చేసే వరకు వదిలిపెట్టలేదు.తీవ్ర ఒత్తిడి తేవడంతో ఝాన్సీలక్ష్మీభాయి వారసులు ఉన్న ఇంటిని ఖాళీ చేసి ఇండోర్ లోనిపీర్ గలీ ప్రాంతంలో అద్దె కొంపలోకి మారాల్సి వచ్చింది..ఒక మహారాణి..దీరవనిత..స్వతంత్ర సమర యోధురాలు..చారిత్రక మహిళ..ఝాన్సీ లక్ష్మి వారసుడుఒక దశలో కోర్టులో టైపిస్టుగారోజు వారీ వేతనంపై పనిచేసిన గొప్ప వ్యవస్థ మనది.ఏ రోజు తిన్నారో..ఎన్నిసార్లు పస్తులు పడుకున్నారో..ఆ కుటుంబానికి..ఆ దేవుడికే తెలియాలి..!!దుర్భర దారిద్ర్యాన్ని మోస్తూ ఆయన1959లో పరమపదించారు.ఆయన కొడుకు కృష్ణారావు ఇండోర్లోని ఒక మిల్లులో టైపిస్ట్ గా కాలం వెళ్ళబుచ్చారు.ఆయనకు కేంద్ర ప్రభుత్వం..యుపి ప్రభుత్వం కలిసి వంద రూపాయల పెన్షన్ అందజేసేవి..జీవితమంతా చాలీచాలని సొమ్ముతో భారంగా గడిపిన కృష్ణారావు 1967 లో కాలం చేశారు. అంతే..ఆ కుటుంబానికి ఆ వంద రూకల ఫించనూ కట్..మొత్తానికి కృష్ణారావు కొడుకు ఇంజనీరింగ్ చదివి ఎంపి విద్యుత్ శాఖలో ఉద్యోగం సంపాదించుకున్న తర్వాత ఝాన్సీలక్ష్మీభాయివారసుల జీవన ప్రమాణాలు కాస్త మెరుగుపడ్డాయి..స్వార్జితంతో సొంత ఇల్లు సమకూరింది..ఝాన్సీ వీరోచిత పోరాటం తర్వాత ఆ కుటుంబానికి మళ్లీ సొంత ఇంట్లో నివాసం ఉండడం అదే...అయిదు తరాల నిరీక్షణ..దుర్భర జీవితాలు..పట్టించుకోని సర్కార్లు..నోరు తెరిచి దగలేనిఆత్మాభిమానం..!ఇవన్నీ ఆ గొప్ప కుటుంబం పాలిట శాపాలు..అయినా సింహం ఎప్పుడూ సింహమే..రాజకుటుంబం గౌరవంగానే బ్రతికింది..దరిద్రం వారి తప్పు కాదు.మన ప్రభుత్వాల ఘనత..!

# నారా వారి లిక్కర్ కమీషన్లు రూ.10 వేల కోట్లు

మొదటిపేజీ తరువాయి

దీని ప్రకారం కడప మొత్తంమీద 500 మద్యం షాపులుంటే రూ.5 కోట్లు చొప్పన ప్రతినెలా అమరావతికి మామూళ్ళు చేరుతున్నాయి. ఇలా ఒక్క జిల్లా నుంచే ప్రతినెలా రూ.5 కోట్లు ముడుపులుగా నారా వారికి చేరుతుంటే, మిగిలిన జిల్లాల నుంచి ఎంత వసూలు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో చీప్ లిక్కర్, ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ (ఓఏబీ) కలిపి 60 నుంచి 70 శాతం వరకు తాగుతున్నారు. ఇది గత ప్రభుత్వంలో రూ. 140 లకు అమ్మితే, కూటమి ప్రభుత్వం రూ. 130కి అమ్ముతున్నారు. వైట్ హాల్ అనే బ్రాందీని గత ప్రభుత్వంలో రూ. 150కి అమ్మితే, ఇప్పుడు కూటమి పాలనలో రూ. 10లు పెంచి రూ. 160కి అమ్ముతున్నారు. కింగ్స్ వెల్ అనే బ్రాందీని గత ప్రభుత్వం రూ. 150కి అమ్మితే, ఇప్పుడు రూ. 160 కి అమ్ముతున్నారు. ఆఫీసర్స్ చాయిస్ గతం కన్నా రూ. 10 లు పెంచి రూ. 160కి అమ్ముతున్నారు. బ్లాక్ లేబుల్, బర్డ్ వైజర్, కర్జూర, కింగ్ ఫిషర్ బీర్లు కూడా గతంలో అమ్మిన ధరలకే అమ్ముతున్నారు. మొత్తంగా చూస్తే చంద్రబాబు వచ్చాక లిక్కర్ ధరలు ఒక్క రూపాయి కూడా తగ్గించకపోగా, ఎక్కువ మంది తాగే బ్రాండ్ మద్యం ధరలను మాత్రం పెంచి విక్రయిస్తున్నారు.

గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం అన్ని బ్రాండ్లు అమ్మలేదనేది కూటమి ప్రభుత్వం చేస్తున్న మరో ప్రధాన ఆరోపణ. గత ప్రభుత్వంలో మెడ్ డొవెల్ విస్కీ, బ్రాందీ, రాయల్ చాలెంజ్, ఇంపీరియల్ బ్లూ ఈ 3 బ్రాండ్లను మాత్రమే ఎక్కువగా అమ్మలేక పోయాం. పొద్దున దొరికింది రాత్రి దొరకలేదు. రాత్రి దొరికింది పొద్దున్న ఉండటం లేదని మందుబాబులను చంద్రబాబు రెచ్చగొట్టాడు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే చేస్తోంది. చంద్రబాబు చెప్పే నాణ్యమైన రూ. 99 ల మద్యం రోజూ దొరకడం లేదు. ఎప్పుడూ ఒకే బ్రాండ్ తాగాలనుకునే వారికి అందుబాటులో ఉండటం లేదు. ఒకరోజు షాట్, ఒకరోజు బిన్ని, ఒకరోజు ట్రోఫీ, ఒకరోజు కేరళ, ఇంకోరోజు బెంగళూరు పేరుతో నచ్చిన బ్రాండ్‌ను, నచ్చిన టైమ్‌లో అమ్ముతున్నారు. 365 రోజులు ఒకే బ్రాండ్ దొరకడం లేదు. నాణ్యమైన మద్యం పేరుతో చంద్రబాబు అమ్ముతున్న చీప్ లిక్కర్‌లో స్పిరిట్ కలుపుతున్నారు. దాన్ని తాగితే ప్రాణాలు కోల్పోవడం తథ్యం. - రాష్ట్రంలో ఏరులై పారుతున్న మద్యంకూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నాణ్యతతో కూడిన మద్యాన్ని తక్కువ ధరకు ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చి మందు బాబులను మోసం చేశాడు. కానీ వాస్తవం చూస్తే గత ప్రభుత్వంలో ఏదైతే మద్యం దొరికిందో ఇప్పుడూ అదే మద్యం అదే ధరకు విక్రయిస్తున్నారు. కానీ గత ప్రభుత్వం అమ్మినప్పుడు దాన్ని విషం అని ప్రచారం చేశారు. మందుబాబుల బలహీనతను, వ్యసనాన్ని ఆసరాగా తీసుకుని ఓటేయించుకుని ఇప్పుడు వారి జేబుల్లోంచి నోట్లు లాక్కుంటున్నాడు. చంద్రబాబులా నాడు వైయస్ జగన్ లాభాపేక్షతో ఆలోచించలేదు.

ప్రజల ఆరోగ్యం కుటుంబ సంక్షేమం గురించి ఆయన మదనపడ్డాడు కాబట్టే, మద్యం షాపులు తగ్గించారు. అధికారంలోకి వచ్చాక మద్యం తాగాలంటే ధరలు షాక్ కొట్టేలా పెంచుతానని చెప్పారు. అలాగే పెంచారు. మా హయాంలో బెల్ట్ షాపులు ఎత్తేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ వీధికో బెల్ట్ షాపులు తెరుచుకున్నాయి. కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. 2019-24 మధ్య ఎక్కడైనా బెల్ట్ షాపు ఉందని నిరూపిస్తే మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయనని సవాల్ విసురుతున్నా. ఇప్పుడు పల్లెల్లో కూడా మంచినీళ్ల కన్నా వేగంగా ఇంటికి మద్యం డోర్ డెలివరీ చేస్తున్నారు. మేము మద్యం అమ్మకం వేళలు తగ్గిస్తే, ఇప్పుడు 24 గంటలూ మద్యం షాపులు తెరిచి, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. విచ్చలవిడిగా మద్యం తాగించి ఆరోగ్యం పాడు చేస్తున్నారు. ఇదంతా ఏపీలో మద్యం తాగే ప్రతి ఒక్కరికీ తెలుసు. - రాజకీయ కక్షతోనే లేని మద్యం పాలసీని సృష్టించారుకూటమి ప్రభుత్వం ఏర్పాటైన పది రోజులకే మద్యం పాలసీలో అక్రమాలు జరిగాయని జరిగాయని, వైయస్సార్సీపీ ప్రభుత్వంలో రూ.3200 కోట్లు దోచుకున్నారని చంద్రబాబు ఆరోపణలు చేశారు. వైయస్ జగన్ మీద రాజకీయ కక్షతో ఆయనకు అండగా ఉన్నవారిని, ఆయనకు దగ్గరగా పనిచేసిన వారిని తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టడమే ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు అనుగుణంగా ఎవరెవర్ని అరెస్టులు చేయాలో ముందుగానే ఒక ప్రణాళిక రూపొందించుకున్న చంద్రబాబు, లిక్కర్ కేసులో ఇప్పటికే ఏడుగురిని అరెస్ట్ చేయించారు. అందులో భాగంగానే నిన్న వైయస్ జగన్ కు కార్యదర్శిగా చేసిన ధనుంజయరెడ్డి, ఓయస్డీగా ఉన్న కృష్ణమోహన్‌రెడ్డిలను అరెస్ట్ చేశారు. మద్యం పాలసీతో ఏ సంబంధం లేని అధికారులను కక్షపూరిత విధానాలతో వేధింస్తున్నారు. వారిని ఎందుకు అరెస్ట్ చేశారో స్పష్టం చేసే ఏ ఒక్క ఆధారం కూడా సిట్ వద్ద లేదు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్‌లో పనిచేసే సత్యప్రసాద్ అనే చిరుద్యోగిని బెదిరించి తమకు కావాల్సిన వారిని కేసులో ఇరికించేలా తప్పుడు వాంగ్మూలం నమోదు చేయించి అరెస్టులకు దిగుతున్నారు. ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేసే అనూష అనే డీటీపీ ఆపరేటర్ ని కూడా వదలకుండా ఆమెతో తమకు కావాల్సిన స్టేట్‌మెంట్ ఇప్పించుకున్నారు. ఇన్వెస్టిగేషన్ పేరుతో కేసుకి సంబంధం లేని అధికారులను సైతం జైళ్లకు పంపుతున్నారు.

మొన్నటి వరకు ఐపీఎస్‌లను వేధించిన కూటమి సర్కారు, ఇప్పుడు ఐఏఎస్‌లను కూడా వదలడం లేదు. ప్రభుత్వాలు మారిన వెంటనే ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లను, ఓయస్డీలను విచారణ పేరుతో నెలల తరబడి జైళ్లకు పంపించి మానసికంగా శారీరకంగా హింసిస్తే రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రంలో పనిచేయడానికి ఏ అధికారైనా ముందుకొస్తాడా? అధికారులు స్వేచ్ఛగా పనిచేసే అవకాశం ఉంటుందా? - డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే అరెస్టులర ాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క డిస్టిలరీకి కూడా వైయస్ జగన్ హయాంలో అనుమతి లభించలేదు. గతంలో 4 డిస్టిలరీలకు కాంగ్రెస్ హయాంలో అనుమతిస్తే, మిగిలిన వాటన్నింటికీ చంద్రబాబే అనుమతిచ్చారు. దాదాపు 200 బ్రాండ్లు తయారు చేసే డిస్టిలరీలన్నీ చంద్రబాబు హయాంలోనే రాష్ట్రంలోకి ప్రవేశించాయి. అలాంటిది డిస్టిలరీల నుంచి వైయస్ జగన్ లంచాలు తీసుకున్నాడని పచ్చి అబద్ధాలు చెప్పి చంద్రబాబు ప్రజలను నమ్మించాడు. సూపర్ సిక్స్ అని చెప్పుకునే ఆరు పథకాలు అమలు చేయలేని అసమర్థుడు చంద్రబాబు. చంద్రబాబుకి పరిపాలన చేతకాక మా నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నాడు. పాలనా వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు రోజుకో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడే కానీ, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్న ఆలోచన చేయడం లేద"ని రాచమల్లు అన్నారు

# స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

మొదటిపేజీ తరువాయి

సీమకు పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారుచేస్తామని అన్నారు. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు సీ క్యాంప్ రైతుబజార్ ను పరిశీలించి అక్కడ రైతులు, పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. స్వచ్ఛాంధ్ర సాధనకు అందరూ కలిసి కట్టుగా పనిచేయాలినేను ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం. మన ఇల్లు, పరిసరాలు శుభ్రం చేసుకోవాలి. పల్లెలు, పట్టణాలు, చెరువులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, ఆస్పత్రులు, విద్యాలయాల్లో మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహించాలి. దుమ్ము దులిపి స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. ఆధునిక ప్రపంచంలో చాలామంది అనారోగ్యం పాలవుతున్నారు. ప్రతిరోజూ అందరూ యోగా చేయాలి. వచ్చే నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ విశాఖ వస్తున్నారు. ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకూ యోగా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తాం. వ్యర్థాల రీ సైక్లింగ్ పై బుద్ధుడి కథను వినిపించిన సీఎం చంద్రబాబువ్యర్థాల రీ సైక్లింగ్ పై బుద్ధిడి కథ మనకు కనువిప్పు కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. బుద్ధుడు, శిష్యుడు మధ్య జరిగిన సంభాషణను ముఖ్యమంత్రి చదివి వినిపించారు. ఓరోజు బుద్ధుని దగ్గరకు వచ్చిన ఓ శిష్యుడు... మీరు ప్రపంచంలోని అందరి గురించి ఆలోచిస్తున్నారు. మీ సొంత శిష్యుల సంక్షేమం మీద కూడా కొంచెం దృష్టిపెడితే బాగుంటుంది కదా?" అన్నాడు. అందుకు ఏం కావాలో కోరుకోమని బుద్ధుడు చెప్పగా... తన బట్టలు పూర్తిగా చిరిగిపోయాయని, కొత్త బట్టలు కావాలని కోరాడు. బుద్ధుడు ఇచ్చిన కొత్త వస్త్రాలను తీసుకుని శిష్యుడు ఇంటికి వెళ్లిపోయాడు . కొద్ది రోజుల తర్వాత... బుద్ధుడుకి తన శిష్యుడికి ఇచ్చిన వస్త్రం గుర్తొచ్చి తానిచ్చిన కొత్త బట్టలు గురించి అడిగాడు. పాత వస్త్రం ఏం చేశావని బుద్ధుడు అడగ్గా అది నా పడక బొంతలో పరుపుగా వాడుతున్నానని శిష్యుడు చెప్పాడు. ఆ పాత పరుపును ఏం చేశావని అడగ్గా ...ఆ పాత బొంతను కిటికీ తెరగా వాడుతున్నా అన్నాడు. మరి పాత తెరను ఏం చేశావనగా....వంటగదిలో వేడి పాత్రలు దించేందుకు మసిగుడ్డగా ఉపయోగిస్తున్నా అని చెప్పాడు. వస్తువులను ఎలా వాడుకోవాలో తెలిసిన శిష్యుణ్ణి మనస్ఫూర్తిగా బుద్ధుడు అభినందించాడు. ఈ ప్రపంచంలో దేన్నీ వృథా చేయకండా ప్రతి దాన్ని రీ సైకిల్ చేయడం ద్వారా ఉపయోగించుకోవచ్చని చెప్పేందుకే ఈ కథను చెప్పానని సీఎం చంద్రబాబు అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుందాంనెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నాం. గత ప్రభుత్వం పట్టణాల్లోనే 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలేసిపోయింది. అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో చెత్త లేకుండా చేయమని మంత్రి నారాయణకు చెప్పాను. ఇప్పటి వరకూ 55 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తొలగించారు. రోడ్డుపై చిన్న కాగితం ముక్క కూడా వేయకుండా బాధ్యతగా వ్యవహరించే దేశం జపాన్ . మనమూ దీన్ని అలవాటు చేసుకోవాలి. చెత్త నుంచి ఎనర్జి తీసే ప్రాజెక్టులు ప్రస్తుతం రెండు పనిచేస్తున్నాయి. భవిష్యత్ లో రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు, కడపలో అందుబాటులోకి వస్తాయి. వీటి వల్ల 90 శాతం పట్టణ ప్రాంతాల్లో ఉండే చెత్త ఎనర్జిగా తయారవుతుంది. నేను తెచ్చిన డ్వాక్రా సంఘాలు బాగా పనిచేస్తున్నాయి. ఓర్వకల్లు డ్వాక్రా సంఘాలు కోవా బాగా తయారుచేస్తున్నారు. కోటిమందికి పైగా ఉన్న డ్వాక్రా మహిళలు గ్రామాల్లో ప్రజా చైతన్యం తేవాలి. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నుంచి కంపోస్ట్ తయారీకి కేంద్రాలు ఏర్పాటు చేశాం. చెత్తను సేకరించి దాన్ని కంపోస్ట్ గా తయారుచేసి రైతులకు ఎరువుగా ఇవ్వాల్సిన బాధ్యత డ్వాక్రా సంఘాలకు అప్పగిస్తున్నాం. పొడి చెత్తను పరిశ్రమలకు పంపి రీ సైక్లింగ్ చేయిస్తాం. పల్లె పుష్కరిణి అనే కార్యక్రమం ద్వారా గ్రామాల్లో చెరువులు శుభ్రం చేయబోతున్నాం. చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్స్ వేస్తాము. 123 మున్సిపాలిటీ మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్లు పెట్టాం. అనంతపురం, సత్యసాయి జిల్లాలు ఓడీఎఫ్ ప్లస్ గా నిలిచాయి. 15, 995 గ్రామాలను ఓడీఎఫ్ ప్లస్ గా చేయాలని నిర్ణయించాం. 2026 మార్చి నాటికి వందశాతం ఓడీఎఫ్ ప్లస్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మరిన్ని రైతు బజార్లు అందుబాటులోకి తెస్తాంరైతులకు గిట్టుబాటు ధర రావాలి, వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు అందాలనే లక్ష్యంతో 1998లో నేను రైతు బజార్ లు ప్రారంభించాను.

పల్లె వెలుగు పేరుతో ఆర్టీసీ బస్సులు ప్రారంభించాం. బస్సు వెనుక సీట్లు ఖాళీ చేయించి అందులో కూరగాయలు వేసి రైతు బజార్లకు రైతులు తరలించేలా ఏర్పాట్లు చేశాం. దీనివల్ల దళారీ బెడద తగ్గించాం. రూ.6 కోట్లు కేటాయించి కర్నూలులోని రైతుబజార్ ని ఆధునికీకరిస్తాం. ప్రస్తుతమున్న 125 రైతు బజార్ల సంఖ్యను పెంచుతాం. ఒకప్పుడు మొబైల్ రైతు బజార్లు కూడా విజయవంతంగా నడిపించాం. రాయలసీమలో కరువు మాట వినబడదు నేను సీమ బిడ్డను సీమ అభివృద్ధి నా బాధ్యత. ఒకప్పుడు రాయలసీమ అంటే కరువు, ఫ్యాక్షన్ అనేవారు. నేను వచ్చాక సీమలో ఫ్యాక్షనిజం మాటే వినబడకుండా చేశాను. కరువు రక్కసి నుంచి సీమ ప్రజలను కాపాడాము. సీమను హార్టికల్చర్ హబ్ గా తయారుచేస్తాం. ప్రస్తుతం సీమలో 18 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ ఉంది. రాబోయే ఐదేళ్లలో 36 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ పెడతాం. 16 లక్షల ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. గత ప్రభుత్వంలో ఐదేళ్లూ వారు పట్టించుకోలేదు. మైక్రో ఇరిగేషన్ కింద ప్రతి రైతుకు 10 ఎకరాల వరకూ 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. సీమ నాలుగు జిల్లాలకూ నాలుగు ఎయిర్ పోర్టులు (తిరుపతి, కడప, పుట్టపర్తి, ఓర్వకల్లు) ఉన్నాయి. టీడీపీ చొరవతో ఈ జిల్లాలకు జాతీయ రహదారులు అనుసంధానమయ్యాయి. రాబోయే రోజుల్లో సీమ గ్రీన్ ఎనర్జికి హబ్ గా తయారవుతుంది. సోలార్ ఇక్కడి నుంచే ఉత్పత్తవుతుంది. విండ్ ఎనర్జి ఇక్కడి నుంచే వస్తుంది. దేశంలో గ్రీన్ ఎనర్జి ఉత్పత్తికి సీమ కేంద్రంగా పనిచేస్తుంది. ఓర్వకల్లు, కొప్పర్తి లో రూ. 5 వేల కోట్ల ఖర్చుతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ వస్తుంది. పోలవరం-బనకచర్ల పూర్తయితే రాయలసీమకు గేమ్ చేంజర్ అవుతుంది. లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకు అనేక పరిశ్రమలు తెస్తున్నాం. ఓవైపు సంక్షేమం -మరోవైపు పెట్టుబడులుఎన్డీఏ ప్రజా ప్రభుత్వం. అర్హులకు సంక్షేమం అందిస్తూనే రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తెస్తున్నాము. ఇప్పటికే 76 ప్రాజెక్టులు తెచ్చాం. రూ.4.96 లక్షల పెట్టుబడులు వస్తున్నాయి. తద్వారా రాష్ట్రంలో 4.51 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాము. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 4 వేలు మొదలు రూ. 15 వేల వరకూ పింఛను అందిస్తున్నాము. అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నాము. దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాము. స్కూళ్లు తెరిచేలోగా డీఎస్సీ ద్వారా టీచరు పోస్టులు భర్తీ చేస్తాం. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం కింద రూ. 15 వేలు జమ చేస్తాం. రైతులకు గిట్టుబాటు ధర ఇస్తాం. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. సోలార్ వెలుగులు తెస్తాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇంటిపై కరెంటు తయారీ సౌకర్యం కల్పిస్తాం. అందరం కలిసి పేదలకు అండగా ఉందాం. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా రూపుదిద్దుకుందాం. అవసరమైన సంక్షేమ పథకాలన్నీ అందజేస్తాం. ఆదాయాన్ని పెంచే మార్గం చూపిస్తాం. పేదల జీవితాల్లో వెలుగు తేవడానికి పని చేస్తా. నేను పడే కష్టం నా కోసం, ధనవంతుల కోసం కాదు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉండే నిర్భాగ్యులు తృప్తిగా ఉండాలని ఆలోచిస్తున్నాను. పేదలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన పారిశ్రామిక వేత్తలను అభినందిస్తున్నాను. పాణ్యంలో పలు అభివృద్ధి పనులు రూ. 50 లక్షలతో ఉద్యానవన అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అలాగే పాణ్యం నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 50 కోట్లు విడుదల చేశారు. కర్నూలు జిల్లాలో ఇంటింటికీ సురక్షిత నీరు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

## పత్రీజీ పిరమిడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ న్యూ ఐటిఐ లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



ప్రజా భూమి విశాఖపట్నం

భగవాన్ బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్య ఆశీస్సులతో పత్రీజీ పిరమిడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం గవర్నమెంట్ న్యూ ఐ.టి.ఐ. లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా ఏ.పి. రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.వి.రమణ, 65వ వార్డ్ కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు, న్యూ ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ కె.ఎస్. శ్రీనివాసరావు, పత్రీజీ పిరమిడ్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రేవతి దేవి, సెక్రటరీ శివగణేశ్వరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతినెల 3వ శనివారం బీట్ ది హిట్ వేడి వాతావరణంలో చల్లగా ఉండటమే అనే దాని గురించి అవగాహన కల్పించే ఈ కార్యక్రమంలో పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు పరిసరాలు పరిశుభ్రంగా చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో పిరమిడ్ ట్రస్ట్ ద్వారా మోడల్ ఐ.టి.ఐ. గా, పర్యావరణ పరిరక్షణకు కలిసి పని చేయడానికి మాట ఇచ్చినందుకు అభినందనలు తెలియజేసారు. శ్రమదానంతో పరిసరాలు శుభ్రం చేసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు అప్పలరాజు, బి. అప్పారావు, భాగ్యగౌరి, వర్మరాజు, శ్యామల, కుమారి, జంగమయ్య, నీలకంఠం, రమాదేవి, విష్ణుకుమార్, గణేశ్వరరావు, తులసి, పద్మ, రామారావు, చిన అప్పారావు పాల్గొన్నారు.

## వేడి నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేలా చర్యలు

**మంత్రి కందుల దుర్గేష్**

**నిడదవోలు మున్సిపల్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్**

**ఎండ తీవ్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య సంరక్షణ గురించి వివరించిన మంత్రి దుర్గేష్**





ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు

రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు బీట్ ది హీట్ కార్యక్రమం ద్వారా ఉష్ణతాపం నుండి ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలని మంత్రి కందుల దుర్గేష్ అధికారులను ఆదేశించారు. శనివారం నిడదవోలు పట్టణంలోని బాలాజీనగర్ లో ఎండ నుండి తట్టుకోండి (బీట్ ది హీట్) అనే థీమ్ తో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటారు. అనంతరం వృద్ధులు, చిన్నారులు, బహిరంగ పనిదారుల రక్షణ మన కర్తవ్యం అనే నినాదంతో నిడదవోలులోని “చర్ల సుశీల వృద్ధాశ్రమంలోని” వృద్ధులకు మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా పండ్లు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపును సందర్శించారు. అనంతరం వేసవి తీవ్రతను తట్టుకునే విధంగా వారి శరీరం డీహైడ్రేట్ అవ్వకుండా ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్( ఓ ఆర్ ఎస్ ) ప్యాకెట్లు అందించారు. ప్రజలు ఉష్ణతాపం నుండి ఉపశమనం పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటడమే గాక వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేసి వేసవి వడగాల్పుల వల్ల కలిగే అనర్థాలకు సంబంధించిన నినాదాలు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులు వడ దెబ్బన బారిన పడకుండా ఉండేలా చైతన్యం కలిగించారు. కార్యక్రమంలో ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఎండలు తీవ్రమవుతున్నాయన్నారు. మానవ తప్పిదాల కారణంగానే సూర్యుడికి, భూమికి మధ్య రక్షణగా నిలుస్తున్న ఓజోన్ పొరకు చిల్లులు పడటంతో నేరుగా సూర్యరశ్మి భూమి మీద పడటం, ఏసీలు, ఫర్ ఫ్యూమ్స్ వాడటం, అడవుల నరికివేత తదితర కారణాలతో క్రమంగా ఎండలు పెరుగుతున్నాయన్నారు. ఈ క్రమంలో ఏసీల వాడకాన్ని నియంత్రించాలని సూచించారు. వేడి నుండి రక్షించుకోవడం, వేడిని తట్టుకోవడం కోవడం చల్లని ప్రదేశంలో ఉండటం, పుష్కలంగా నీరు త్రాగడం, వేడి నుండి రక్షణ కోసం తేలికపాటి లేదా కాటన్ దుస్తులను ధరించడం చేయాలన్నారు. బయటకు అత్యవసరమైతేనే వెళ్లాలని, వెళ్లేముందుకు టోపీ లేదా గొడుగులను వినియోగించాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మనుషులతో పాటు పశు పక్ష్యాదులకు నీరు అవసరమని గుర్తించి నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం, ఇంటి పైకప్పున మట్టి పాత్రలో నీళ్లు ఉంచాలన్నారు. చిన్నారులను ఇంట్లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛంధ సంస్థలు ఏర్పాటు చేసిన చలివేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణవేణి, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు కోరుతూ సార్వత్రిక సమ్మె జులై 9 కి వాయిదా కేంద్ర కార్మిక సంఘాలు



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, ట్రాన్స్ పోర్ట్ కార్మికుల మెడపై ఉడితాడుగా మారిన మోటారు వాహనాల చట్టాన్ని రద్దుచేయాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజు వేతనం 600 చెల్లించాలని డిమాండ్లపై తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె మే 20 నుండి జూలై 9 కి వాయిదా పడిందని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె వెంకటేశ్వర్లు అధ్యక్షతన కచేరిపేట సిఐటియు కార్యాలయంలో జరిగిన కేంద్ర కార్మిక సంఘాల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఎ.ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు అంజిబాబు, ఐఎన్టీయూసీ ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరు రాజు మాట్లాడుతూ,దేశవ్యాప్తంగా భారత్ పాకిస్తాన్ మధ్య పెరిగిన ఘర్షణ వాతావరణం ఇంకా కొనసాగడం, పాకిస్తాన్ సరిహద్దు రాష్ట్రాలలో ప్రజలు సాధారణ స్థితికి ఇంకా చేరుకోకపోవడం కారణాలతో దేశవ్యాప్తంగా మే 20న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జూలై 9 నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాల సమావేశం ఢిల్లీలో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. కరోనా సమయంలో పార్లమెంటులో చర్చ లేకుండా, పార్లమెంటరీ కమిటీ సిఫారసులు లేకుండా బిజెపి ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా తీసుకొచ్చిన నాలుగు రెబల్ కోట్లు రద్దు చేసేంతవరకు పోరాడతామని తెలిపారు. మోడీ ప్రభుత్వానికి ఊడిగం చేసే కార్పొరేట్ల లాభాలు పెంచేందుకే భారత కార్మిక వర్గాన్ని బానిసలుగా మారుస్తున్నారని విమర్శించారు. బిజెపి బలహీనపడుతున్న ప్రతీసారి దేశవ్యాప్తంగా ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టి అధికారంలో కొనసాగడానికి ఏమైనా చేస్తుందని గుర్తుచేశారు. 26 మందిని పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను ఇప్పటివరకు ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు. భారత విదేశాంగ విధానాన్ని అమెరికాకు తాకట్టు పెట్టి దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నారని విమర్శించారు. మే 30 సమ్మె ఏర్పాట్లపై మరోసారి చర్చించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ , జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు టి. రాజా, గరగ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## మన నుంచే మార్పు మొదలవ్వాలి..- అన్నింటా స్వచ్ఛత మెరుగైన జీవితానికి బాసట

**- ప్రతి నెలా ప్రత్యేక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం**
**- ఈ నెల బీట్ ది హీట్ ఇతివృత్తంతో కార్యక్రమం నిర్వహణ**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

పర్యావరణ హిత క్రమశిక్షణ, సమాజంపై బాధ్యతగా మన నుంచే మార్పు మొదలవ్వాలని, మనం వేసే ఒక చిన్న అడుగు, పెద్ద విజయానికి దారితీస్తుందని, అన్నింటా స్వచ్ఛత మెరుగైన జీవితానికి బాసటగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.
శనివారం జి.కొండూరు ఓల్డ్ శివసాయి హోటల్ సమీపంలో స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర (ఎస్ఏఎస్ఏ) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సంపన్నమైన, ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనిక పత్రంలోని పది సూత్రాల్లో సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర అనేది ఒక సూత్రంగా ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రతి నెలా మూడో శనివారం ఒక ప్రత్యేక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల బీట్ ది హీట్ ఇతివృత్తంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతిఒక్కరూ పర్యావరణం, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని.. తప్పనిసరి పరిస్థితుల్లో విస్తృత ప్రజాప్రయోజన అభివృద్ధి కార్యక్రమం కోసం ఒక చెట్టును నరకడం తప్పనిసరైతే పది మొక్కలు నాటాలని సూచించారు. హరిత విస్తీర్ణాన్ని పెంచడం వల్ల మనకు, భావితరాలకు ఆరోగ్యకర జీవితం సొంతమవుతుందని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు.

**వేసవి తాపాన్ని తట్టుకునేలా:**

ప్రజలు వేసవి తాపాన్ని తట్టుకునేందుకు వీలుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు కూడా భాగస్వాములవుతున్నారన్నారు. చలివేంద్రాల ఏర్పాటు, అన్ని కార్యాలయాల్లో మంచి నీటి సౌకర్యం ఉండేలా చూడటం, ఇంకుడు గుంతలు, నీటి రీఛార్జ్ నిర్మాణాలు తదితరాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నామన్నారు. వడదెబ్బ నుంచి రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలతో పాటు ఒకవేళ వడదెబ్బకు గురైతే తీసుకోవాల్సిన ప్రాథమిక చికిత్స చర్యల గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. చిన్నారులకు బీట్ ది హీట్‌పై డ్రాయింగ్, వ్యాస రచన తదితర పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. కార్యాలయాలు, భవనాల టెర్రాస్‌పై సోలార్ రిఫ్లెక్టివ్ వైట్ పెయింట్స్ వేయించి వేడిని తగ్గించే చర్యలను సూచిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ శ్రామికులు ఉదయం త్వరగా మొదలు పెట్టి పనులు పూర్తయ్యేలా చూస్తున్నామని.. పని ప్రదేశంలో నీటి సౌకర్యం ఉండేలా చూడటంతో పాటు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించజడం జరుగుతోందన్నారు. మనుషులతో పాటు పశుపక్ష్యాదులకు నీటి తొట్లు, మట్టి పాత్రలు ఏర్పాటుచేసి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు తెలిపారు. నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు.
కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పి.సుబ్బారావు, చెవుటూరు గ్రామ సర్పంచి పి.శ్రీదేవి, డీపీవో పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డ్వామా పీడీ ఎ.రాము, తహసీల్దార్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బీవీ రామకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా, ధ్యానం, మానసిక ప్రశాంతతకు దోహదాం..

**మానసిక ప్రశాంతతో రక్తపోటును అధిగమిద్దాం.**
**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:


మానసిక ప్రశాంతతకు దోహదమైన యోగాసనాలు, ధ్యానం ద్వారా ఒత్తిడినిక తట్టుకుని రక్తపోటుని నివారించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రక్తపోటు శిభిరాన్ని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించి రక్తపోటు పరీక్షలను చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవనశైలిలో మార్పులు, ఆహార అలవాట్లు నియంత్రణ, శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత చేకుర్చే యోగాసనాలు, ధ్యానం చేయడం ద్వారా రక్తపోటును నియంత్రించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. రక్తపోటు అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుని రక్తపోటు బారిన పడకుండా స్వీయ నియంత్రణ పద్ధతులను పాటిస్తే ఆరోగ్య వంతమైన జీవనాన్ని గడపవచ్చునన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు ఒకవైపు విధినిర్వహణ మరో వైపు కుటుంబ భాధ్యతల కారణంగా ఆనారోగ్యానికి గురి అవుతారన్నారు. నిత్య జీవితంలో యోగా, ధ్యానం ఒక భాగంగా కావాలన్నారు. కొంత సమయం యోగాసనాలనకు కేటాయిస్తే మానసిక ప్రశాంతత పొంది రక్తపోటు వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉండదని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. యం. సుహాసిని, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగాల పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.

## మార్గం చూపిన మహానుభావులకి జయహో ఏమి మంచి పరిపాలన చూపవయ్యా..

**నీ బాటలోనే మేమంతా...**
**భయము లేదు భక్తి లేదు ఆసక్తి అసలే లేదు**
**అంతా మా స్వసక్తే.....**
**నీ వేసిన మార్గమే నాకు స్ఫూర్తి.....**







ప్రజా భూమి ప్రతినిధి ఉభయ గోదావరి జిల్లాల ఇన్చార్జ్.....

వైయస్సార్ ప్రభుత్వ హయాములో చిన్న పల్లెటూరు నుండి పెద్ద పట్టణము వరకు కార్యకర్తల నుండి మహానాయకుల వరకు వేసిన మార్గం మహా పవిత్రమైనదిగా భావించి అదే మార్గంలో మేము పయనిస్తామంటూ కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా పాటించడంలో ఆశ్చర్యమేమీ లేదు. వైఎస్ఆర్ ప్రభుత్వంలో పల్లెటూరు నుంచి పట్టణము వరకు అభివృద్ధి ఎక్కడ కనిపించకపోయినా వారి వేసిన మార్గం మాత్రం ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉంది. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు పూర్తయి ఎన్నో దశాబ్దంలో కడుగు పెడుతున్న తరుణంలో వైఎస్ఆర్ ప్రభుత్వం అభివృద్ధికి పట్టణాల నుంచి పల్లెలు దాకా పరిశీలిస్తే రహదారుల నిర్మాణం శూన్యం. పల్లెలు పట్టణాలు అభివృద్ధి చెందాలంటే రవాణా సౌకర్యం ముఖ్యం. కానీ ఆ మాటను ఆదమచేలా ప్రజల్ని మహానుభావుడైన మన పాత ముఖ్యమంత్రి దయవల్ల ప్రజలందరినీ నిజంగా చెప్పాలంటే ముఖ్యంగా పల్లెల్లో చిన్న చిన్న పట్నాలలో కూలికి వచ్చే నాధుడే కనబడలేదు. మన పాత ముఖ్యమంత్రి ప్రతినెల బటన్ నొక్కడం జేబులు నింపడం మరో రోజునే ఆ జేబులు ఖాళీ చేయించడం ఈ విధంగా కొనసాగిన ఆయన గారి ధర్మరాజ్యం 2024 సంవత్సరంలో జరిగిన సారత్రిక ఎన్నికల్లో కుప్ప కూలిపోయింది. ఆ విషయం ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న 175 నియోజకవర్గాల ప్రజలందరికీ నాయకులందరికీ తేటతల్లం.
మరి కూటమి ప్రభుత్వం వచ్చిందని సంబరాలలో ఈ ప్రభుత్వం మంచిది అనే నినాదంతో పల్లెల నుండి 14 దాకా సబ్బు రాసిన ప్రభుత్వం మరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఏ విధంగా అయితే ప్రజలు నలిగిపోయారు అదే బాటలో ఈ 175 నియోజకవర్గాలలో కూటమి నాయకులు వారి కార్యకర్తలు వ్యవహరిస్తున్న తీరును పరిశీలిస్తే అయ్యబాబోయ్ ఆ ప్రభుత్వమే మేలు అనే చందాన ఉంది. ప్రతి నియోజకవర్గంలో రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తున్నాం నూతన రోడ్లు వేస్తున్నాం రోడ్లకు మారామత్తులు చేస్తున్నాం అని ప్రకటిస్తున్న ప్రభుత్వ పెద్దలు పల్లెటూర్లో జరుగుతున్న అన్యాయాలను పట్టించుకోరా... ఎక్కడపడితే అక్కడ ఎవడు పడితే వాడు దొరికిందంతా దాచుకో... దాచిందంతా పెట్టుబడులు పెట్టుకో అన్న పాత ముఖ్యమంత్రి నినాదాన్ని పాటిస్తున్న నాయకులను గద్దించరా... ఏ నియోజకవర్గంలో ఎటువంటి ఖనిజ సంపద ఉంది.... ఏ విధంగా ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో ఖర్చు చేసిన సొమ్మును రాబట్టాలి అనే చందాన వ్యవహరిస్తున్న నాయకులపై ప్రజలు మళ్ళీ తిరిగి ఓటేస్తారా... అనే ప్రశ్నలు కూడా వేసుకోకుండా వచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కటి సద్వినియోగం చేస్తున్న కూటమి నాయకులను ప్రజలు క్షమిస్తారా.... కోట్లాది రూపాయల దోచుకుంటున్న కూటమి నాయకుల మాటలు ఆ రోజుల్లో కోటలు దాటిన ప్రస్తుత పరిస్థితుల్లో అనుకున్నదొకటి జరుగుతున్నదొకటిగా ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తిరిగి కూటమి గెలుస్తుందన్న ధీమాతో చోటా నాయకుల నుండి బడా నాయకులు కూడా భరోసాతో వ్యవహరిస్తున్నారు. కానీ ఆనాటి ప్రభుత్వం మహా ముఖ్యమంత్రి సంక్షేమమే పరవదిగా భావించి ఆఖరికి ప్రభుత్వ కార్యాలయాలను కూడా బ్యాంకులకు తాకట్టు పెట్టి వెళ్లిపోయారు. ఆ కర్మ అనుభవించేది వచ్చే ప్రభుత్వాలతో పాటు ప్రజలే కదా అనే నమ్మకంతో ఆయన వ్యవహరించగా ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు కూడా రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గంలో జరుగుతున్న తంతులను పరిశీలనలోకి తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది. రాష్ట్ర రాజధాని నిర్మాణమే ధ్యేయంగా పయనిస్తున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉన్న పల్లెలు చిన్నచిన్న పట్నాలు వాటి అభివృద్ధి సంక్షేమము రవాణా సౌకర్యాలు ఏర్పాటు లింకు రోడ్ల నిర్మాణం వంటి వాటితో పాటు నాణ్యమైన రీతిలో ఆదేశాలు జారీ చేయకపోవడంతో క్రింది స్థాయి నుండి పెరుగు వలె అవినీతి అక్రమాలు ఈ ప్రభుత్వంలో జరుగుతున్నాయి. నియోజకవర్గ స్థాయి పెద్దలందరికీ వచ్చే టిడిపి వ్యవస్థాగత నిర్మాణ మహాసభల్లో తేట తెల్లం చేసి ప్రభుత్వంపై ఆశలు పెట్టుకునే విధంగా వ్యవహరించవలసిన పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నాయి.. రైతులు కార్మికులు కర్షకులు శ్రమజీవులు బాటసారిలు పార్థసారులు ప్రస్తుత పరిస్థితుల్లో ఏవిధంగా ఉన్నారు ? వారిని ఏ విధంగా అభివృద్ధి పర్చాలి.. పల్లెల్లో ఏమి జరుగుతుంది..? చిన్న చెట్టున పట్టణాల్లో ఏమి జరుగుతుంది నాయకులు వ్యవహార శైలి ఎలా ఉంది వారు ఏ ఏ విధంగా ప్రజలు పట్ల వ్యవహరిస్తున్నారు... పల్లులు ఏమైనా అభివృద్ధి చెందుతున్నాయా ఇచ్చిన నిధులు సక్రమంగా సద్వినియోగం అవుతున్నాయా అధికారులు సక్రమంగా తమ డ్యూటీలను నిర్వహిస్తున్నారా అభివృద్ధి బాటలు పల్లెలు పట్టాయా లేదా పట్టణాలు పట్టాయా లేదా ఎన్నికలలో మనం ఎటువంటి హామీలు ఇచ్చాము వాటి నెరవేర్పులో ఎటువంటి చర్యలు చేపట్టారు తద్వారా వచ్చిన ప్రతిఫలం ఏంటి ఇంకా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి మనం చేపట్టిన కార్యక్రమాలు చివరి లబ్ధిదారిదాకా చిరుతున్నాయా లేదా ఇచ్చిన నిధులు సక్రమంగా వినియోగం అవుతున్నాయా లేదా ఇలా అనేక ప్రశ్నలకు విమర్శ ఆత్మ విమర్శ చేసుకోవలసిన పరిస్థితి కూటమి ప్రభుత్వంపై ఉంది ఆ విధంగా చేయకపోతే 2029 లో జరుగు సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే కూటమి ప్రభుత్వాన్ని కూడా పడుతుందని పలువురు ఆక్షేపిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ ఇసుక దోపిడీ మట్టి దోపిడీ అభివృద్ధి పనుల్లో నిధుల దోపిడీ పోలవరం కాలవలో మట్టి దోపిడీ పుష్కర ఎత్తిపోతల పథకంలో మట్టి దోపిడీ రైతు సంఘానికి ఇచ్చే సబ్సిడీ లోపిడి ఇలా ఒకటేమిటి చెప్పుకుపోతుంటే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంతా కూడా దోపిడీ దోపిడీ దోపిడీ మరి దోపిడి అరికట్టే నాధుడే లేడా స్వయంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కి చెందిన పిఠాపురం నియోజకవర్గంలో సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేరుగా గ్రామాభివృద్ధి శాఖనే నిర్వహిస్తున్నారు. అంతే కాదండోయ్ ఆయన పార్టీకి చెందిన మరో ముఖ్యమైన మంత్రి పౌరసరఫరాల శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మొదట్లో ఉన్న దూకిడి 11 నెలలు గడవగానే ఏమైతుందో తెలియటం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు. రేషన్ బియ్యం విషయానికొస్తే అంతా దోపిడీ. పెట్రోల్ బంకుల్లో ప్రజలపై దోపిడీ. ప్రభుత్వ కార్యాలయాల్లో దోపిడి. రెవెన్యూ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నీటి సంఘం కార్యాలయంలో మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో ఇరిగేషన్ కార్యాలయాల్లో ఒక్కటేంటి ప్రతి దానిలో పాత ముఖ్యమంత్రి గారు వేసిన బాటలోనే అధికారులు వదులుకొని నాయకులు వరకు ప్రయాణం చేయడం విడ్డూరంగా ఉందని విజ్ఞానులు నవ్వుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నత పెద్దలు క్రింది స్థాయిలో జరుగుతున్న దోపిడీ విధానానికి చెక్ పెట్టకపోతే ప్రతిఫలం అనుభవించక తప్పదు.

## ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న కలెక్టర్ కె.వెట్రి సెల్వి



ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి శనివారం ద్వారకా తిరుమలలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ని దర్శించుకున్నారు. కలెక్టర్ కు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి అంతరాలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితులు జిల్లా కలెక్టర్ కు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు కలెక్టర్ కు స్వామి వారి తీర్థ ప్రసాదాలను, చిత్రపటాన్ని అందించారు. అనంతరం కలెక్టర్ వెట్రిసెల్వి ఆలయంలోని గోశాలలో గోపూజ చేసి, గోసేవ చేశారు. జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ, ఆలయ ఈఓ మూర్తి, ఏ ఈఓ నటరాజన్ , తహసీల్దార్, ప్రభృతులు పాల్గొన్నారు.

## కె.ఆర్.పురం ఐటిడిఏ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర.


ప్రజాభూమి, బుట్టాయగూడెం.



కోట రామచంద్రపురం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కె.రాములు నాయక్ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలొ భాగంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి, వర్షపు నీరు వృధా కాకుండా ఇంకుడుగుంట నిర్మించారు. అనంతరం కార్యాలయ ఆవరణ శుభ్రం చేసి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన పరిసరాలే మంచి ఆరోగ్యానికి మూలం.

ప్రజాభూమి, బుట్టాయగూడెం



పరిశుభ్రమైన పరిసరాలే మంచి ఆరోగ్యానికి మూలమని బుట్టాయిగూడెం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి.దుర్గా మహేశ్వరరావు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు ఎస్సై దుర్గా మహేశ్వరరావు ఆధ్వర్యంలో ఎ ఎస్ ఐ కె.సోమరాజు, హెచ్ సి కృష్ణంరాజు, రాంప్రసాద్, తదితర సిబ్బంది స్వర్ణాంధ్ర - స్వచ్ఛత దివస్ కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో చెత్త మొక్కలను తీసివేసి, తుప్పలను నరికి శుభ్రం చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.

## మంత్రి నాదేండ్ల, ఎమ్మెల్యే చిర్రి ఆదేశాలతో ఏజన్సీ వాసులకు బస్సు ఏర్పాటు

ప్రజాభూమి, జీలుగుమిల్లి




ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం లో ఇటీవలే పర్యటించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ కి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో పులిరామన్నగూడెం వాసులు పలు సమస్యల్లో భాగం గా రావణా సౌకర్యర్థం బస్సు సర్వీస్ కోసం మోర పెట్టుకున్నారు. అప్పుడు ఈ సమస్య పై ఉన్నతాధికారులతో చర్చించిన మంత్రి ఆదేశాలతో శనివారం ఉదయం ఆర్టీసీ అధికారులు జంగారెడ్డిగూడెం, కన్నాపురం, మీదుగా పులిరామన్నగూడెం వరకు బస్సు సర్వీస్ సదుపాయాన్ని కల్పించారు. దీనితో గిరిజన ప్రజల ముఖాల్లో చిరునవ్వులు పులకరించాయి. మొదటి సారి ఎన్నడూ లేని విధం గా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సారద్యం లో మంత్రి పర్యటన అనంతరం గిరిపుత్రుల సమస్యలు లు పరిష్కరించినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజలు ప్రజా సంఘాలు పరస్పర చర్చలతో సమస్యలు పరిష్కరించుకోవాలి: మునీర్



ప్రజాభూమి, వేలేరుపాడు

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు, ప్రజాసంఘాల దృష్టికి తీసుకువెళ్లి పరస్పర చర్చలతో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎం డి మునీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయ నగర్ గ్రామంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం మడివి కామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్నేరు మాట్లాడుతూ, గ్రామాల్లోని సమస్యలు ప్రజలు ప్రజాసంఘాలకు ప్రజా సంఘాలు మండల పార్టీ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. ఈ విషయాలలో ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ప్రజాసంఘాలపై ఉందన్నారు. ఈ విధంగా సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాడిస రాము, నాయకులు పిట్టా ప్రసాద్, సన్నిపెల్లి సాయిబాబు, కారం ధారయ తదితరులు ప్రసంగించగా, కార్యకర్తలు, నాయకులు విరివిగా పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి




ప్రస్తుత వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందన్న వాతావరణ హెచ్చరికల దృష్ట్యా ప్రజలు జాగ్రత్త వహించాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. ఏలూరు జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం చైర్ పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ తీవ్ర వేసవిలో ప్రజలకు తాత్కాలిక ఉపశమనం కలిగించేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమన్నారు. ఎంత తీవ్రత సమయంలో బయట తిరిగే ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎంత తీవ్రత తగలకుండా శరీరాన్ని వస్త్రాలతో కప్పుకోవాలని, ఎప్పటికప్పుడు మంచినీటిని త్రాగుతూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. భీమేశ్వర్ జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం: పాకిస్తాన్ కు సరైన గుణపాఠం నేర్పిన భారత సైన్యం

### -కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ.

భీమవరం ప్రజా భూమి






ఉగ్రవాద చర్యలకు ప్రతీకారంగా పాకిస్తాన్ పై భారత్ చేసిన ఆపరేషన్ సింధూర్ దాడులు విజయవంత మయ్యాయని కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ అన్నారు పహల్గాం ఉగ్రవాద చర్యలకు ప్రతీకారంగా పాకిస్తాన్ పై భారత్ చేసిన ఆపరేషన్ సింధూర్ దాడులు విజయవంతమైన సందర్భంగా శనివారం భీమవరం పట్టణంలో వీసాకోడేరు వంతెన వద్ద నుండి జువ్వలపాలెం రోడ్డులోని అల్లూరి సీతారామరాజు స్మృతివనము వరకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో తిరంగా బైక్ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఏ పి ఐ ఐ సి చైర్మన్ మంతెన రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గం స్థాయిలో రాజకీయాలకు అతీతంగా వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తిరంగా యాత్ర వేలాదిమంది పౌరరులతో నిర్వహించడం జరిగిందన్నారు. పహాల్గంలో టూరిస్టులు పై పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దాడి అనంతరం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ పై భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలకు పెద్ద ఎత్తున ప్రపంచ దేశాల నుండి మద్దతు లభించింది అన్నారు. ఈ చర్య పెద్ద ఎత్తున విజయవంతమైనదని అన్నారు. భారత్ పై దాడులకు పాల్పడితే ఏ విధముగా భారత ప్రభుత్వం స్పందన ఉంటుందో ప్రపంచ దేశాలుకు తెలియజేయడం జరిగిందని అన్నారు.. పహాల్గాం దాడులలో ప్రాణాలు కోల్పోయిన టూరిస్టుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కు చెందిన వారు ఇద్దరు ఉన్నారని వారిలో కావలికి చెందిన మధుసూదన రావు భార్య మీనాక్షి ప్రసన్న ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగిందన్నారు. ఒక మహిళగా ఆమె మాట్లాడిన మాటలలో మేము భర్తలను కోల్పోయాము మా భర్తలను టార్గెట్ చేసి మా నుదుటున సింధూరాన్ని చెరిపేసినటువంటి పాకిస్తాన్ ఉగ్రవాదులు శిబిరాలు మీద ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో తీసు కున్న చర్యలకు గర్వపడుతున్నామని చెప్పారన్నారు. ఆమె చెప్పిన మాటలకు నా మనసు జలదరించిందని అన్నారు. వారికి ఎప్పుడు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని అన్నారు.

స్థానిక ఎమ్మెల్యే మరియు పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత దేశం ఐక్యత చాటడం కోసం భారతదేశ యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పేందుకు తిరంగా యాత్ర వేలాదిమందితో నిర్వహించడం జరిగిందన్నారు. ప్రపంచంలో అన్ని దేశాల కంటే ఐక్యతకు, న్యాయానికి, ధర్మానికి, నిబద్ధతకు మారుపేరు భారతదేశమన్నారు. పాకిస్తాన్ చేసిన దురాగతలను అరికట్టడానికి భారతదేశం కృత నిశ్చయంతో ఉంటుందని ప్రపంచ దేశాలకు భారతదేశము ఆదర్శమని ఆయన అన్నారు. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, ఏపీ ఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఏఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్లు కోటికలపూడి గోవిందరావు, మెరగాని నారాయణమ్మ, టిడిపి, బిజెపి, జనసేన, పార్టీల నాయకులు, కార్యకర్తలు, పట్టణ పౌరులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అక్రమ అరెస్టులు తప్ప... రాష్ట్ర ప్రయోజనం కోసం చేసింది. ఏమీ.. లేదు.

### వైయస్సార్ మేధావుల విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి జాషువా....

భీమవరం ప్రజా భూమి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐఏఎస్‌లు, ఐపీఎస్‌ల వంటి అత్యున్నత స్థాయి పాలనాధికారుల పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ కక్షసాధింపు చర్యలకు దిగడం తీవ్రంగా ఆందోళన కలిగిస్తోందని వైయస్సార్ మేధావుల విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి జాషువా శనివారం సేవలో ఆగ్రహం చేశారు. ఇప్పటివరకు ఎంతో నిష్పక్షపాతంగా సేవలందించిన అధికారులను సస్పెండ్ చేయడం, అరెస్ట్‌ల పర్వాన్ని రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ప్రారంభించడం పూర్తిగా రాజకీయ ప్రతీకార ధోరణికి నిదర్శనం కూటమి ప్రభుత్వ పరిస్థితి మరింత దిగజారిందిలి. మాజీ ఐఏఎస్‌లు, ప్రభుత్వానికి గతంలో సేవలందించిన మాజీ ఉన్నతాధికారుల పై నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్యాయంగా కేసులు బనాయించి అరెస్టులు చేయిస్తున్నారు. ఇలాంటి పరిణామాలు రాష్ట్రానికి, ప్రజాస్వామ్యానికి ఎంతగానో హానికరం. రాష్ట్రంలో మోస పూరితమైన హామీలను ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజలకు మోసం చేస్తున్నారు..కూటమి ప్రభుత్వం తన పరిపాలన వైఫల్యాలను మర్చిపోయేలా ప్రజల దృష్టిని మళ్లించేందుకు అరెస్టుల పర్వం ఇదో.. కొత్త ఫార్ములాను మొదలుపెట్టారు. ఇలాంటి సంఘటనలే ఉదాహరణ గా రాష్ట్ర ప్రజలకు కనబడుతోంది.. కూటమి ప్రభుత్వంపై అసహనం తో చర్చించుకునే అవకాశాలు రాష్ట్రంలో కనబడుతున్నాయి.. అటు.. రాష్ట్రానికి, ఇటు.... ప్రభుత్వానికి నిస్వార్థంగా సేవలందించిన ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి .వంటి మాజీ సీనియర్ అధికారుల అరెస్టులు విషయం ఎంతో బాధాకరం. వీరి పై వేసిన కేసులు నిరాధారమైనవే కాక, రాజకీయ కక్షతో ప్రేరితమైనవని రాష్ట్రంలో ఉన్న ప్రతి పౌరుడు ఈ విషయాన్ని గుర్తించగలడు.

ఇలాంటి అరెస్టుల సంఘటనలను చూస్తుంటే రాష్ట్రంలో ఏ అధికారికీ, రేపటి వరకు భద్రత లేదన్న సంకేతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇస్తున్నారు. ఇది పాలనా వ్యవస్థ పై విశ్వాసాన్ని నశింపజేసే చర్య అని వైయస్ఆర్ మేధావుల విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ఈద జాషువా ఈ అరెస్టుల పై తీవ్రంగా ఖండించారు.. రాష్ట్రంలో ఈ 10 నెలల కాలంలో అక్రమ అరెస్టులు తప్ప.. రాష్ట్రా ప్రయోజనం కోసం చేసింది ఏమి లేదని ఆయన అన్నారు...

## ఏలూరు నూతన మార్కెట్ యార్డ్ ( అగ్రికల్చర్) నూతన కమిటీల ప్రమాణ స్వీకారం

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



ఏలూరు మార్కెట్ యార్డ్కి నూతనంగా ఎన్నికైన ఏఎంసీ ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, వైస్ ఛైర్మన్ నడపన వాణి సూర్యకుమారి ఇతర డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఆసియాలోనే అతి పెద్దదైన ఏలూరు అగ్రికల్చర్ మార్కెట్ యార్డును అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసి, రాష్ట్రంలోని ఇతర మార్కెట్ యార్డులకు ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తామని బడేటి చంటి తెలిపారు. రైతు కుటుంబంలో పుట్టిన మామిళ్లపల్లి పార్థసారథి మార్కెట్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం శుభపరిణామమన్నారు. రైతుల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన ఆయన నేతృత్వంలో మార్కెట్ యార్డు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడు పార్టీల (తెలుగుదేశం, జనసేన, బీజేపీ) సమన్వయంతో బలమైన కమిటీని ఏర్పరచడం, అది రైతుల సంక్షేమానికి పనిచేయడమే తమ లక్ష్యమన్నారు. మార్కెట్ యార్డులో హమాలీలకు అవసరమైన మరుగుదొడ్ల నిర్మాణం ఈ ఏడాది చివరికి పూర్తి చేస్తామని, జంబో షెడ్ నిర్మాణాన్ని 2026 లోగా పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. యార్డులో నెలకొన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఆర్ టి సి విజయవాడ జోన్-2 ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, జనసేన నాయకులు నారా శేషు, డిప్యూటీ మేయర్లు వందనాల దుర్గాభవాని, పప్పు ఉమామహేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు, కార్పొరేటర్లు, యార్డు సంఘాల నాయకులు, కూటమి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్ట సాధనకు గిరిజన శాసనసభ్యులు సహకరించాలి.

### ఎ టి ఎ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు

ప్రజాభూమి, బుట్టాయగూడెం



ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్ట సాధనకు రాష్ట్రంలోని ఏడుగురు గిరిజన శాసనసభ్యులు సహకరించాలని ఆదివాసి టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు కోరారు. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్ట సాధన కోసం ఆదివాసి జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్రం వ్యాప్తంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షల మూడవ రోజు సందర్భంగా బుట్టాయగూడెంలో శనివారం జలగం రాంబాబు మాట్లాడుతూ ఆదివాసి సమాజ అభివృద్ధి కోసం ఉద్యోగ ఉపాధి కల్పనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏజెన్సీ ప్రాంత ఉద్యోగి నియామక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత మెగా డీఎస్సీలో ప్రకటించిన షెడ్యూల్ ప్రాంతా ఉపాధ్యాయ పోస్టుల వేకెన్సీలను మినహాయించాలని కోరారు. భారత రాజ్యాంగం ప్రకారం ఆదివాసుల అభివృద్ధి కోసం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రూపొందించిన హక్కులు సాధించే క్రమంలో ఆదివాసులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ప్రకారం గెలుపొందిన ఏడుగురు గిరిజన ఎమ్మెల్యేలు ఆదివాసి సమాజం బాగుకోసం ఆలోచించాలని అన్నారు. ఏ ఆశయం కోసం ఆదివాసి ప్రజానీకం ప్రస్తుత ఎమ్మెల్యేలను గెలిపించి శాసనసభకు పంపడం జరిగిందో ఆ లక్ష్యాన్ని మరిచి ఆ ఏడుగురు ఎమ్మెల్యేలు తమకు ఓటు వేసి గెలిపించిన ఆదివాసి సమాజం కోసం ఒక్క క్షణం కూడా ఆలోచించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ఆ ఏడుగురు ఎమ్మెల్యేలు స్పందించి రాష్ట్రంలో ఆదివాసీ సమాజానికి జరుగుతున్న నష్టాన్ని గ్రహించి గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి, ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామకం చట్టం చేయించే వరకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ నాయకులు సరియం నాగేశ్వరరావు, తెల్లం గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గుంటుపల్లి పంచాయతీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

ప్రజా భూమి, కామవరపుకోట



ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం గుంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి నెల మూడో శనివారము నిర్వహించు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గుంటుపల్లి పంచాయతీ లో సర్పంచ్ గోరిఖ దాసు గ్రామ సభ ను ఏర్పాటు చేసి బీట్ ది హీట్ ప్రోగ్రాం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం చలివేంద్రం ద్వారా మజ్జిగ పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి టాబ్లెట్లు, ఓఆర్ఎస్ పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ సెక్రటరీ, బి. రత్నకుమారి మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత ను పరిరక్షించుకోవడానికి ప్రజలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి సర్పంచ్. గోరింక దాసు, ఎంపీటీసీ కంఠమనేని పుష్పరాజ్యం, టిడిపి గ్రామ ప్రెసిడెంట్ బేతిన వెంకటరావు, కంఠమనేని అంజి మూర్తి, మరియు కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పవన్ అడ్డాలో తగ్గేదే లే అంటున్న మట్టి మాఫియా

- చెరువులోకి యంత్రాలను దింపిన మట్టి వ్యాపారులు
అడ్డుకోబోయిన రైతులు
రైతులు,
- మాఫియా మధ్య తోపులాట
పిఠాపురం మండలం - - ఎఫ్.కె.పాలెంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నడుమ తవ్వకాలు మొదలు పెట్టిన వైనం
- పోలీసులు, రెవిన్యూ అధికారులు ప్రేక్షక పాత్ర
రైతులకు అండగా నిలిచిన సిపిఎం




ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం మండలం వాపేసావుడి చెరువులో జనసేన పార్టీలోకి కోట్లుగా వచ్చిన వైయస్సార్సీపి నాయకులు కనుసైకిలో మట్టి మాఫియాలో రాజు వెళ్తున్న నాయకులు ఎవరైతే నాకేంటి అనే రీతిలో వ్యవహరిస్తున్న మట్టి మాఫి. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో మట్టి మాఫియా రెచ్చిపోతుంది. అక్రమ మట్టి వ్యాపారులను గుడ్డలూడదీసి కొడతామని ఎన్నికల సమయంలో పవన్ కళ్యాణ్ పలుమార్లు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ అడ్డా అని చెప్పుకుంటున్న పిఠాపురంలో మట్టి మాఫియా ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది.

పిఠాపురం మండలం ఎఫ్.కె.పాలెం గ్రామంలోని పాపిడిదొడ్డి చెరువులోని అక్రమ మట్టి తవ్వకాలకు మట్టి మాఫియా శనివారం మరోసారి సిద్ధ పడ్డారు. దింతో స్థానిక రైతులు యంత్రాలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు, మట్టి మాఫియాకు మధ్య తీవ్ర స్థాయిలో తోపులాట జరిగింది. ఇరు వర్గాలకు వాదోపవాదాలు జరిగాయి. సుమారు రెండు గంటల పాటు అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా ఎఫ్.కే పాలెం గ్రామానికి సంబంధం లేని ఇటుకుల బట్టి వ్యాపారులు ఇదే గ్రామానికి చెందిన రైతులపై దౌర్జన్యానికి దిగారు. దాడికి ప్రయత్నించారు. తోపులాట చోటు చేసుకోవడంతో కొందరు రైతులు కిందకు పడిపోయారు. ఈ నేపథ్యంలో అక్కడకు చేరుకున్న పోలీసులు ప్రేక్షక పాత్రకి పరిమితం అవడంతో ఈ సందర్భంగా రైతులు వారిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మట్టి వ్యాపారులు ఇష్టారాజ్యంగా ప్రవర్తించినప్పటికీ కనీసంగా నోరు మెదపలేదని విమర్శలు వారిపై వినిపించాయి. ఈ సందర్భంగా స్థానిక రైతులు

మాట్లాడుతూ ఇటుకుల బట్టి వ్యాపారులు ఈ చెరువులో మట్టిని అక్రమంగా తొవ్వుకుని పోయేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇటీవల యంత్రాలను చెరువులోకి దింపే ప్రయత్నం చేయగా అడ్డుకుని బయటికి పంపించేశామన్నారు. ఒక రైతు పేరుతో అనుమతి తీసుకుని ఆ రైతు పొలాన్ని మెరక చేసుకునేందుకు అంటూ బట్టి వ్యాపారులు తమ వ్యాపార ప్రయోజనాల కోసం తమ గ్రామంలోని చెరువు మట్టిని అక్రమంగా తరలించకపోయేందుకు సిద్ధపడుతున్నారని గ్రామస్తులు సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని అధికారులకు చెబుతున్నప్పటికీ పట్టించుకోకుండా ముందుకు సాగడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అక్రమ మట్టి తవ్వకాల నేపథ్యంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు డి. శేషాబాబ్జి, స్థానిక నాయకులు కుంచె చిన్న,కోనేటి రాజు శనివారం చెరువు దగ్గరికి వెళ్ళి పరిశీలించడానికి వచ్చారు. రైతుల ఆందోళనకు మద్దతు ఇచ్చి వారితో పాల్గొన్నారు. మట్టి తవ్వకాలకు అనుమతులు ఉన్నాయని అడ్డుకునే ప్రయత్నం చేస్తే రైతుల పై కేసులు పెడతామంటూ పోలీసులు రైతులను పరోక్షంగా హెచ్చరించారు. మట్టి అక్రమ తవ్వకాలు పాల్పడే వారికి రెవెన్యూ పోలీస్ అధికారులు వత్తాసు పలకడం ఏమిటని గ్రామస్తులు ప్రశిస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం మట్టి మాఫియా కు అధికార యంత్రాంగం అండగా నిలవడం సరికాదని చెబుతున్నారు. తవ్వకాలను అడ్డుకుంటున్న ప్రజల మీద దౌర్జన్యానికి పూనుకుంటున్నారన్నారు. అటు చెరువులు కొలగొట్టి, ఇటు పర్యావరణంతో పాటు రైతులు తీవ్రంగా నష్టపోయేలా చెయ్యొద్దు అని అడుగుతున్నా దాడులకు పూనుకుంటున్నారన్నారు. అక్రమ మట్టి తవ్వకాలకు తాము ఎప్పుడూ వ్యతిరేకమే అని అటువంటి వాటిని అడ్డుకుని తీరుతామని ఈ సందర్భంగా రైతులు స్పష్టం చేశారు.

## అంధకారంలో 15వ వార్డు మోహన్ నగర్: కొత్తకొంపలో ఏడు కాలువలు

- అసలే ఎండాకాలం ఉక్కపో కుతో గిలగల్లాడిపోతున్న చిన్నపిల్లలు ఆడవాళ్లు ముసలి ప్రాణాలు.
- కరెంట్ ఆఫీస్ కి ఎన్నిసార్లు ఫోన్ చేసినా రెస్పాన్స్ అవ్వని అధికారులు.
- పురాతన కాలంలో ఉన్న ట్రాన్స్ఫర్లు మరమత్తులు చేస్తూ కాలం గడిపేస్తున్న అధికారులు.
- ఎన్నిసార్లు కరెంటు ట్రాన్స్ఫర్ మార్చండి అని చెప్పిన సరే కాలయాపన చేస్తున్న కరెంట్ ఆఫీస్ అధికారులు.





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో పురపాలక సంఘం పరిధిలో 15 వ వార్డు మోహన్ నగర్. కొత్తకొంపలు ఏడు కాలువలు. కరెంటు లేకపోవడంతో ట్రాన్స్ఫారాలు పగిలిపోవడంతో ఆడవాళ్లు చిన్న పిల్లలు ముసలి వాళ్లు కరెంట్ లేకపోవడంతో విలువలాడుతున్నరూ. ప్రజలు. అసలే ఎండాకాలం ఉక్కు పూత తో చంపుతున్న ఎండ మంట ఇలాంటి టైంలో తరచుగా కరెంటు పోవడం అది కాకుండా 15 వార్డులో ఉన్న పురాతనమైన ట్రాన్స్ఫర్లతో కాలం గడిపేస్తున్న కరెంట్ ఆఫీస్ అధికారులు ఎన్నిసార్లు ట్రాన్స్ఫారాలు మార్చండి చెప్పిన సరే అధికారులు పట్టించుకోలేదు అదే పూర్వకైన ట్రాన్స్ఫారం. కిందకు ఉంది కొద్దిగా గోడ కట్టి పైకి పెట్టండి అన్నా సరే . కరెంటు తీగలు ఇంటి పక్కనుంచి ఉన్నాయి మెయిన్ కరెంటు తీగలు కిందకి వేల పడుతున్నాయి కొద్దిగా మార్చండి సారు అని చెప్పిన సరే పట్టించుకోని కరెంట్ ఆఫీస్ అధికారులు. అంటున్నారు వార్డు ప్రజలు. గవర్నమెంట్ మారినా సరే అధికారులు తీరు మాత్రం మారలేదు అని ప్రజలు అంటున్నారు. వైఎస్ఆర్సిపి గవర్నమెంట్ లోని ఉన్నామని అనుకునే ఉద్యోగాలు చేస్తున్నారు తప్ప గవర్నమెంటు మారింది మనం మారాలి అని ఆలోచన అధికారులు ఇంకా రాలేదు అంటున్నారు ప్రజలు. పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రార్థించివహిస్తున్న నియోజకవర్గంలోని ప్రజలకు కష్టాలు రాకూడదు నిత్యం కరెంటు ఇస్తామని చెప్పినా పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంలో కరెంటు కష్టాలు ఉండవు ఎక్కడ మరమ్మత్తులు జరగవు ఎక్కడైతే పాడైపోయిన కరెంటు ట్రాన్స్ఫారాలు గాని ఉన్నాయో అవన్నీ మారుస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్తున్నా సరే అధికారులు మాత్రం పెడచెవున పెడస్తున్నారు పని ప్రజలు అంటున్నారు.

## సంక్షేమం అభివృద్ధికి సమాన ప్రాధాన్యత...!కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్.

### ద్రాక్షారామంలో పలు సిసి, డబ్ల్యూబియం రహదారులు ప్రారంభం




ప్రజాభూమి,రామచంద్రపురం.

సంక్షేమం అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ గ్రామాల రూపురేఖలను మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శనివారం ద్రాక్షారామ గ్రామంలో నిర్మాణం పూర్తయిన పలు సిసి, డబ్ల్యూ బి యం రహదారులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో గ్రామాలు పట్టణాలలోని రోడ్లన్నీ గుంతల మయంగా తయారయ్యాయి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లన్నింటినీ నూతనంగా నిర్మిస్తూ వస్తున్నామన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే ఎక్కువగా అభివృద్ధి జరిగిందన్నారు. ద్రాక్షారామ గ్రామంలో సుమారు 56 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో పలు సిసి డబ్ల్యూబియం రోడ్లను శనివారం ప్రారంభించడం జరిగిందన్నారు. ద్రాక్షారామ గ్రామంలో అడబాల లక్ష్మీ ఇంటి నుంచి కేసనకుర్తి వెంకటేశ్వరరావు ఇంటి వరకు, కర్రీ నాగమణి ఇంటి నుండి పాత పబ్లిక్ లెట్రిన్స్, షేక్ మహబూబ్ బాషా ఇంటి నుండి శీలంశెట్టి సుబ్బారావు షాపు వరకు సీసీ రోడ్లు, డ్రైన్లు వెల్ల ద్రాక్షారామ పిఆర్ రోడ్డు నుండి ఎలక్ట్రిక్ సబ్స్టేషన్ , పి ఆర్ బి టి రోడ్డు నుండి డంపింగ్ యార్డ్ వరకు డబ్ల్యూబి యం రోడ్ లను నూతనంగా నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,పెంచే సాంబశివరావు,ఎంపీడీవో పద్మజ్యోతి, పి ఆర్ ఏ ఈ యేసు రత్నం, సర్పంచ్ కొత్తపల్లి అరుణ ,అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### ఏలేశ్వరం పట్టణం లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో త్రివిధ దళాలకు కృతజ్ఞతగా తిరంగ్ శాంతి ర్యాలీ ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ శాంతి ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం పట్టణం లో పహెల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైనిక బలగాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సత్తా ని ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏలేశ్వరం పట్టణంలో స ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో తిరంగ్ శాంతి యుత భారీ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సత్యప్రభ కూటమి శ్రేణులతో పట్టణంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి బాలాజీ చౌక్ వరకు దేశభక్తి నినాదాలతో శాంతియుత ర్యాలీ చేసారు. భారత్ ఆర్మీ పాకిస్తాన్ తీవ్రవాదులపై జరిపిన దాడిలో అమరులైన సైనికుల మృతికి పార్టీ శ్రేణులతో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ సైనికులు గుమ్ములూరు యతేంద్ర,కె సుబ్బారావులని



ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ కశ్మీర్లో అమాయకులను బలితీసుకున్న పాకిస్తాన్ ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పిన భారత ప్రధాని మోదీ,ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన త్రివిధ దళాలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. శత్రుదేశం పై ప్రాణాలకు లెక్కచేయకుండా పోరాడిన వీర జవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. తీవ్రవాదుల పట్ల భారత ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్యపై హర్షం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో ఇద్దరు మహిళ అధికారులు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ ప్రపంచ దేశాలకు దడ పుట్టించే విధంగా చేశారని ఈ యుద్ధంలో భారత్ సాధించిన అతిపెద్ద విజయంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహామూర్తి అలియాస్ బుజ్జి ,కూటమి నాయకులు సింగిలిదేవి సత్తిరాజు,మేడిశెట్టి బాబీ,బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి, వెన్నా శివ,పర్వత సురేష్, బద్ది రామారావు వివిధ స్వచ్ఛంద సంఘాల నాయకులు,భారీ సంఖ్యలో మహిళలు,పట్టణ పౌరులు,నియోజకవర్గ కూటమి నాయకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన గల్లా రాజ మనోహర్

ప్రజా భూమి గండేపల్లి .



గండేపల్లి మండలం ఎంపీడీవోగా గల్లా రాజ మనోహర్ శనివారం నూతనంగా బాధ్యతలు తీసుకున్నారు. నూతనంగా వచ్చిన ఎంపీడీవో కి మండల సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా నల్లజర్ల మండలం ఎంపీడీవో కార్యాలయం లో ఏవో గా విధులు నిర్వహించి ప్రమోషన్ పై గండేపల్లి మండల ఎంపీడీవో గా బాధ్యతలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మండల అభివృద్ధికి, అదేవిధంగా సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. దీనికి మండల సిబ్బంది, నాయకులు సహకరించాలన్నారు. ఇక్కడ విధులు నిర్వహించే ఎంపీడీవో నాతి బుజ్జి ప్రమోషన్ పై విజిలెన్స్ అధికారిగా ఏలూరు జిల్లా వెళ్లడం జరిగింది అన్నారు.

## పాలీసెట్ లో రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించిన శశి వెంకట కు అభినందనలు తెలిపిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ....

ప్రజా భూమి శంఖవరం



శంఖవరం మండలం కొంతంగి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు బద్ది లోవరాజు కుమారుడు శశి వెంకట్ ఇటీవల జరిగిన పదో తరగతి సీ బీ ఎస్సీ పరీక్షల్లో 484/500 మార్కులు, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ( ఏపీఆర్జేసీ సెట్ ) లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంకు, పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్టులో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించినందుకు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా శశి వెంకట్ ను కొంతంగి లో వారి ఇంటికి వెళ్లి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శశి వెంకట్ ను శాలువ తో సన్మానించారు .రాష్ట్రస్థాయిలో ర్యాంకుల సాధించడం అద్భుతమైన విషయమని ఎమ్మెల్యే అన్నారు..ఇదే స్ఫూర్తితో ఉన్నత స్థాయి విద్యాభ్యాసం కొనసాగించాలని, జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని , భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని కోరుకుంటున్నాను అని శశి వెంకట్ తో ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు పాల్గొన్నారు

## చలివేంద్రం నీ ప్రారంభించిన రేఖపల్లి సర్పంచ్

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





మండలంలోని రేకపల్లి పంచాయతీలో గల రేకపల్లి జంక్షన్ వద్ద ప్రజల రద్దీ ఎక్కువగా ఉండడాన్ని గుర్తించి, ప్రజలకు మంచినీటికి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో సర్పంచ్ పూనెం సరోజిని చేతుల మీదుగా చలివేంద్రంనీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రానికి ప్రతిరోజూ ఏదోఒక పనిమీద గిరిజన ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చటానికి ఈ చలివేంద్రాని ఏర్పాటు చేశామని, ఈ చలివెంద్రాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, ఎంపీటీసీ ప్రదీప్ కుమార్ ,పిసా కమిటీ సభ్యులు సారా పాండురాజు, కార్యదర్శి సూరి, గ్రామపంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, ఇఓపిఆర్డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీపీ పెరగడానికి మానసిక ఒత్తిడి ప్రదాన కారణం

### దంత వైద్యులు క్రాంతి కుమార్

ప్రజాభూమి,రామచంద్రపురం.



మానవుని నిత్యం జీవితంలో బీపీ (హైపర్ టెన్షన్ )పెరగడానికి మానసిక ఒత్తిడి కూడా ప్రధాన కారణం కావచ్చునని ప్రముఖ డెంటల్ వైద్యుని నిపుణులు క్రాంతి కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ద్రాక్షారామంలో భీమేశ్వర దంత వైద్యశాల వైద్యులు క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తపోటు దినోత్సవము( హైపర్ టెన్షన్ డే) నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్యంలో కూడా బీపీ హెచ్చుతగ్గులు ప్రధాన పాత్ర పోషిస్తాయని అన్నారు. అది ఏవిధంగా అంటే నోటిలో చిగుళ్ల వాపు సమస్య రక్తపోటు పెరగడంలో, తగ్గడంలో ప్రముఖ పాత్ర వహిస్తుందని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ఒక్కసారైన ఎవరికి వారు తమ నోటిని స్కేలింగ్ అనే పద్ధతి ద్వారా సుబ్రపరుచుకుని ఈ సమస్య నుండి విముక్తి పొందవచ్చు అని అన్నారు. అలాగే ఇతరత్రా కారణాలైన మానసిక ఒత్తిడి కూడా బీపీని పెంచడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని చెప్పారు. దీనిని అధిగమించాలంటే రోజు వ్యాయామం, వాకింగ్ , ఉప్పుని మన వంటకాలలో ఎక్కువ మోతాదులో తీసుకోకుండా,స ైనా ఆహార పద్ధతుల ద్వారా అధిగమించొచ్చని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నదానం

### హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన తుమ్మలపల్లి రమేష్




ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద కొలువై ఉన్న శ్రీ సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి ఏట వార్షికోత్సవం సందర్భంగా ఐదు రోజులు ఉత్సవాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఆలయ కమిటీ సభ్యులు ముమ్మిడివరపు లలిత బాబులు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాలచర్ల నాగేంద్ర చౌదరి,మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, కురుమాళ్ళ నాగేశ్వరావు, సూరపురెడ్డి నరేష్, గోకేడ ప్రసాద్, నాగబోయిన శివ,ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు

## రాపాకలో స్వచ్ఛతా వారోత్సవాలు

ప్రజా భూమి తుని

తుని మండలంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తోంది. మూడో శనివారం సందర్భంగా మండలంలో ఊరూరా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు జరిగాయి. ఇందులో భాగంగా రాపాక గ్రామంలో స్వచ్ఛాంధ్ర అవగాహన ర్యాలీ జరిగింది. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేసారు కార్యక్రమంలో కూటమి నాయకులు పంచాయితీ సెక్రటరీ పాల్గొన్నారు



# జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి
## -అంబేద్కర్ సర్కిల్ లో ఎస్ఎఫ్ఐ నిరసన




**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

రాష్ట్రంలో జాతీయ విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని భారత విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఈరేష్ డిమాండ్ చేశారు. జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడానికి నిరసిస్తూ శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ లో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం జాతీయ విద్యా విధానం పేరుతో ఆరు రకాల బడులు అమలు చేయాలని చూస్తే , అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న ఇప్పటి అధికార పార్టీ నేతలు మేము అధికారం లోకి వస్తే జాతీయ విద్యా విధానం రద్దు చేస్తామని చెప్పి అధికారం లోకి రాగానే ఆ విధానాన్ని మరింత దూకుడుగా ఆరు బడులకు బదులుగా 9 రకాల బడులు విధానాన్ని అమలు చేస్తోందని విమర్శించారు. దీని వల్ల మారుమూల గ్రామాల్లో పేద విద్యార్థులకు ఉచిత విద్య అందని ద్రాక్ష లాగా అవుతుందని, వెంటనే జాతీయ విద్యా విధానం ను రద్దు చేసి, ప్రభుత్వ బడులను ఆధునీకరణ చేసి ప్రభుత్వ బడుల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే ఉచిత ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలన్నారు. లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ గా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హిందూపురం కన్వీనర్ అఫ్రిది , కో కన్వీనర్ అజ్మల్, ఇస్మాయిల్,ఉమేష్, నాయకులు కళ్యాణ్ పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో సీట్ల సంఖ్యను పెంచాలి
## -పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి




**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి డిమాండ్ చేశారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి నియోజకవర్గానికి మూడు, నాలుగు అంబేద్కర్ గురుకుల పాఠ శాలను ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలో అన్ని తరగతులకు సీట్లు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, తాగడానికి నీరు, హాస్టల్ కు సన్నబియ్యం సమకూర్చాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నియోజకవర్గానికి మూడు లేదా నాలుగు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా పేద, మధ్య తరగతి విద్యార్థులు విద్యావంతులుగా మారే అవకాశం ఉంటుందన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం పట్టణ నాయకులు రాజా, మహేష్, నాగేంద్ర, జస్వంత్, దిలీప్, నరేష్, గోవిందు, హరి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ,విద్యారంగ అభివృద్దే ఎస్టీయు ధ్యేయం
## ఎస్టీయు ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి టాపర్స్ కు అభినందనలు




**ప్రజాభూమి పోరుమామిళ్ల:**

ఉపాధ్యాయ,విద్యారంగ అభివృద్దే ధ్యేయంగా ఎస్టీయు పని చేస్తుందని ఆసంఘ రాష్ట్రఅదనపుప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, రాష్ట్రకమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యంలు పేర్కొన్నారు. శనివారం ఎస్టీయు భవన్ పోరుమామిళ్ల నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఇటీవల వెలువడిన పదోతరగతి పరీక్షాఫలితాలలో రీజియన్ పరిధిలోని కలసపాడు, కాశినాయన,బి.కోడూరు,పోరుమామిళ్ల మండలాల యందలి ప్రభుత్వపాఠశాలల యందు ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధర్భంగా హాజరైన రమణారెడ్డి,సుబ్రమణ్యం లు మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వమే ఉద్భవించిన నాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం ఎస్టీయు అన్నారు.ప్రభుత్వాలు ఏవైనా,పాలకులు ఎవరైనా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు సాగించి,పలు సౌలభ్యాలను సాధించడంలో ఎస్టీయు పెద్దన్న పాత్ర పోషించిందన్నారు.

ఆనాటి పాలకులు,ప్రభుత్వాల నుండి సాధించుకున్న ఫలితాలకు నేటి ప్రభుత్వాలు తూట్లు పొడుస్తూ, ఉపాధ్యాయ ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించడం అన్యాయమన్నారు.ఉద్యమాలు,పోరాటాలు చేసి సాధించుకున్న పాత పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, సిపియస్ ను ప్రవేశపెట్టి ఉద్యోగుల భవిష్యత్తును నడిరోడ్డుపాలు చేసే ప్రభుత్వచర్యలు గర్హనీయమన్నారు.పన్నెండవ పీఆర్సీ గడువు సమీపించి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ కమీషన్ నియామకం,ఐఆర్ ప్రకటనపై దృష్టి సారించకపోవడం సరికాదన్నారు. వెంటనే పన్నెండవ పీఆర్సీని నియమించి, 30 శాతం ఐఆర్ ను ప్రకటించాలన్నారు.అదే విధంగా పదకొండవ పీఆర్సీ బకాయిలు,డిఎ బకాయిలను ఎపుడు చెల్లిస్తారో చెప్పకుండా మౌనం వహించడం తగదన్నారు.పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ మరియు బదిలీలు, పదోన్నతులలోని గందరగోళానికి తెరదించి,ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టిసారించాలన్నారు.విద్యారంగంలో చేపట్టే సంస్కరణలు మేలు చేసేవిగా ఉండాలే తప్ప నష్టం చేసేవిగా ఉండకూడదన్నారు.విద్యారంగంపై,ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వాలు ఇదే వైఖరిని కొనసాగిస్తే మరో భారీ ఉద్యమానికి శ్రీకారం చుట్టక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్ ఓ.చంద్రహాసరెడ్డి,సీనియర్ నాయకులు బాలరాజు,చంద్రశేఖర్, సుబ్బారెడ్డి,కస్తూరి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణయ్య,సౌజన్య,శ్రీలత,బ్రహ్మారెడ్డి,రమణ,రాజేంద్రప్రసాద్,జిల్లాకార్యవర్గసభ్యులు శేఖర్ బాబు, పుల్లారెడ్డి,గురయ్య,వెంకటరామయ్య,శ్రీనివాసులు,సత్యనారాయణ,అబ్దుల్ ఉసేన్,కోకన్వీనర్ రమణ, మండలశాఖల ప్రధానబాధ్యులు రవీంద్రబాబు, పుల్లయ్య,కుమార్ బాబు,సిద్దారెడ్డి, ప్రసాద్, జయరామిరెడ్డి,భాష తదితర జిల్లా,మండలశాఖల కార్యవర్గసభ్యులు,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొని శాలువా, జ్ఞాపికలు,సర్టిఫికెట్లతో అభినందన ప్రోత్సాహకాలు అందజేయడం జరిగినది.

# ఆదినారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



**ప్రజభూమి, పులివెందుల**

పులివెందుల మండలం నల్లపురెడ్డి పల్లె గ్రామానికి చెందిన వల్లెపు ఆదినారాయణ ఇటీవల జరిగిన ఆటో ప్రమాదంలో మరణించడం ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి శనివారం నల్లపురెడ్డి పల్లె రామగోపాల్ రెడ్డి గ్రామంలోని వారినివాసానికి వెళ్లిఆదినారాయణ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదినారాయణ మరణం చాలా బాధాకరమన్నారు. అధైర్య పడవద్దని ప్రభు త్వం మీకు అండగా ఉంటుందన్నారు. ఆదినారా యణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లెపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో పని చేయాలి -పారా లీగల్ వాలంటీర్ల సమావేశంలో ఏడీజే కంపల్లె శైలజ



**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు నియమించబడిన పారా లీగల్ వాలంటీర్లు నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. శనివారం అదనపు జిల్లా న్యాయస్థాన ఆవరణలో అదరపు జిల్లా జడ్జి, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్ పారా లీగల్ వాలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిజే మాట్లాడుతూ, పారా లీగల్ వాలంటీర్లు స్వచ్ఛందంగా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. వాలంటీర్లు తమకు కేటాయించిన విధులను నిర్వహిస్తూ ప్రజల సామాజిక, వ్యక్తిగత సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించాలన్నారు. వాలంటీర్ల పరిధిలో సమస్య పరిష్కారం కానిపక్షంలో లిఖితపూర్వకంగా మండల న్యాయ సేవా అధికారి సంస్థ దృష్టికి బాధితుల ద్వారా తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. రాజీ చేసుకునే సమస్యలు ఉంటే వెంటనే అక్కడికక్కడే పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా భార్యాభర్తల నడుమ చోటుచేసుకునే ఘర్షణలు, మనస్పర్ధలను సాధ్యమైనంతవరకు ఇరువురికి కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించేలా వాలంటీర్లు చర్యలు తీసుకోవాలన్నారు. భూతగాదా కేసులు ఉంటే న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చేలా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాలంటీర్లు విధులను దుర్వినియోగం చేయకుండా నిర్వహించాలన్నారు. సామాజిక సమస్యలపై న్యాయ సేవాధికారి సంస్థ దృష్టికి తీసుకువస్తే ప్రత్యేకంగా ఆయా ప్రాంతాల్లో సమావేశాలను నిర్వహించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని న్యాయమూర్తులు తెలిపారు. స్థానికంగా ఎక్కడికక్కడ సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతో ఉన్నత న్యాయస్థానాలు పారా లీగల్ వాలంటీర్ల ద్వారా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ దిశగా పి.ఎల్.వి.లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు ఉంటే వివరాలను సేకరించి మండల న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేసి ఆయా పథకాలు అందజేసేలా వాలంటీర్లు కృషి చేయాలన్నారు. వాలంటీర్లకు అవసరమైన సహకారాన్ని మండల న్యాయ సేవ అధికారి సంస్థ అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించి సమస్యలను పరిష్కరించుకునేందుకు సహకరించాల న్నారు. ఈ సమావేశంలో లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, శారద, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని స్థాపిద్దాం -వేసవిలో జాగ్రత్తలు పాటించాలి
## -స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీలో మున్సిపల్ చైర్మన్

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు కృషి చేద్దామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం హిందూపురం పట్టణంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీని డిఈ రమేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక నాలుగు సింహాల ఎన్టీఆర్ సర్కిల్ నుండి ప్రారంభమైన ర్యాలీ పురవీధుల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా గాంధీ సర్కిల్ లో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర బీట్ ది హీట్ ను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని తెలిపారు. ప్రస్తుత వేసవికాలంలో ప్రజలు ఎక్కువ నీటిని తాగాలని, సూర్య కిరణాలు మీద పడకుండా గొడుగులు ఉపయోగించాలని సూచించారు. చక్కెర పానీయాలను నివారించాలని, నీడలో విశ్రాంతి తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ వినియోగాన్ని ఆపాలని, ప్లాస్టిక్ వాడకం వల్ల భూమి కాలుష్యం అవుతుందని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని ప్రజలందరికీ తెలియజేశారు. హిందూపురం పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలన్నారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ హిందూపురం మున్సిపల్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు తీసుకురావడం జరిగిందని, త్వరితగతిన ఆయా నిధులతో రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల్లోనూ పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. అర్హత ఉన్న వారందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజన్నప్ప, కౌన్సిలర్లు రాఘవేంద్ర, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, సుమో సీనా, నాగేంద్ర, వెంకటస్వామి, టీపిఎస్ అలివేలమ్మ, ఏసిపి చంద్రమ్మ, శానిటరీ ఇన్స్ పెక్టర్లు శంకర్, నిజాముద్దీన్, డీఎంసీ గంగులయ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, మునిసిపల్ అధికారులు, మెప్మా, ఆర్పీలు పాల్గొన్నారు.

# ఆర్డీటి సేవలు కొనసాగించాలి-రెవెన్యూ కార్యాలయం ఎదుట బీఎస్పీ ధర్నా

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**




పేద వర్గాలకు అండగా నిలుస్తున్న ఆర్ డి టి సేవలను కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఆర్ డి టి సేవలను కొనసాగించాలని కోరుతూ శనివారం స్థానిక రెవిన్యూ కార్యాలయం ఎదుట బీఎస్పీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ జోనల్ ఇన్చార్జి శ్రీరాములు మాట్లాడుతూ, రాయలసీమ జిల్లాల్లో కులమతాలకు అతీతంగా ఆర్డీటీ సేవలు, మహిళాభివృద్ధి, పసిపిల్లల విద్యాభివృద్ధి, విద్యా,వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం, కళలు,క్రీడాలు, గృహ నిర్మాణాలు,సాంస్కృతిక చైతన్య కార్యక్రమాలు సాగునీటి, త్రాగునీటి పథకాలు,మానసిక శారీరక వికలాంగులకు ఆర్డీటీ చేసిన సేవలు ఎనలేనివిగా కొనియాడారు. మహిళలకు ప్రతి గ్రామంలో పొదుపు సంఘాల ద్వారా చేయూత ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో వందల మందికి వైద్య సేవలు అందించిన ప్రాణదాతలుగా ఆర్డీటి సంస్థ నిలిచిందన్నారు. అదేవి ధంగా కరోనా విపత్కర సమయంలోనే వేలమందికి ఆకలి తీర్చిన సంస్థ ఆర్ డి టిగా పేర్కొన్నారు. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ వారికే కాకుండా ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల విద్యార్థులకు సైతం ఉచిత విద్యను అందిస్తున్నటువంటి సంస్థ ఆర్ డి టి అన్నారు. ప్రభుత్వానికి సమాంతరంగా ఆర్డీటి సేవలు అనితర సాధ్యమని పేర్కొన్నారు. అంతటి సేవలు అందిస్తున్న సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత రాయలసీమ ప్రజలపై ఉందన్నారు. ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేయాలని, ఎందుకు పార్టీలకు అతీతంగా రాయలసీమ ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు, కార్మిక కర్షక సంఘాలు అందరూ ఐక్యంగా ఆర్డీటి సంస్థకు మద్దతుగా నిలవాలని కోరారు. ఆర్డీటీ సేవలను కొనసాగించాలి అంటూ బీఎస్పీ కార్యకర్తలు ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం రెవెన్యూ అధికారికి వినతిపత్రం అంద జేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మౌలాలి, సుబ్బరాయప్ప, ఫక్రుద్దీన్, నరసింహప్ప, కెవిపిఎస్ నాయకులు రమణ, బీఎస్ పి నాయకులు నారాయణ స్వామి, వెంకటేష్, మారుతి, అంజినప్ప పాల్గొన్నారు.

# లేపాక్షి టిడిపి కన్వీనర్ గా జయప్పను కొనసాగించాలి

**ఎమ్మెల్యే పి ఏ సురేంద్రను కోరిన లేపాక్షి టీడీపీ నేతలు.**
**అందరికీ సమన్యాయం చేస్తాం ఎమ్మెల్యే పిఎ సురేంద్ర.**
**కన్వీనర్ పోస్టుకు 8 మంది ఆశావహులు.**



**ప్రజా భూమి, లేపాక్షి:**

లేపాక్షి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే బాలయ్య వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. సంస్థాగతంగా నూతన కన్వీనర్లను ఎంపిక చేయాలన్న అధిష్టానం నిర్ణయంతో సమీక్ష సమావేశం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల నాయకుల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా కన్వీనర్ పోస్ట్ ఆశావహులను మాట్లాడాలని సూచించారు. దీంతో మండల టిడిపి కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ, తాను తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండగా కన్వీనర్ గా గత ఐదు సంవత్సరాల కాలం పాటు పలు సమస్యలకు ఓర్చుకొని మండల నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేశానన్నారు. మరొక మారు తననే కన్వీనర్ గా కొనసాగించాలని కోరారు. దీంతో పలువురు టిడిపి నేతలు స్థానిక సంస్థలు ఎన్నికలు పూర్తయ్యే వరకు జయప్ప ని కన్వీనర్ గా కొనసాగించాలని సూచించారు. మండల నాయకులు కార్యకర్తలతో జయప్ప కలసిమెలసి పనిచేస్తారని సూచించారు. కోడిపల్లి పంచాయతీకి చెందిన జయ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని కన్వీనర్ గా ఎంపిక చేస్తే తనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. లేపాక్షి కి చెందిన మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుత కన్వీనర్ జయప్ప కన్వీనర్ పోస్టును స్వచ్ఛందంగా వదిలితే తనకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే పి ఏ కు సూచించారు.బిసల మానేపల్లి పంచాయతీకి చెందిన అభి మాట్లాడుతూ, తమ కుటుంబం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తోందని కన్వీనర్ గా అవకాశం తనకు కల్పించాలని కోరారు. అంతేకాక కొండూరు సిద్దార్థ, నాయన పల్లి వీర శేఖర్, కొండూరు ప్రభాకర్ రెడ్డి, నాయన పల్లి సదాశివరెడ్డి, పి సడ్లపల్లి అస్వర్ద నారాయణ తమకు కూడా అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే పి ఏ కు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి సమన్యాయం చేసేందుకు ఎమ్మెల్యే బాలకృష్ణ సిద్ధంగా ఉన్నారన్నారు. కన్వీనర్ పోస్ట్ తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో, పలు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత క్రమంలో అవకాశం కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులకు సూచించారు. పలువురు నాయకులు స్థానిక ఎన్నికల వరకు జయప్పను కన్వీనర్ గా కొనసాగించాలని సూచించారన్నారు. ఈ విషయాన్ని పరిశీలిస్తామని సురేంద్ర పేర్కొన్నారు. త్వరలో జరగనున్న మినీ మహానాడుకు తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు కార్యకర్తలు కూడా అధిక సంఖ్యలో హాజరు కావాలని సూచించారు. కార్యక్రమంలో మండల నాయకులు సిరివరం కృష్ణప్ప, రామాంజనమ్మ, మారుతి ప్రసాద్, చంద్రశేఖర్ గౌడ్, అశ్వర్థ నారాయణ, ప్రభాకర్ రెడ్డి లతోపాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్ ను మట్టి కల్పించిన భారత్

**ప్రజాభూమి పోరుమామిళ్ల:**



ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ ను మట్టికరిపించిన భారత్ ప్రపంచ దేశాల్లో భారత సత్తా ఏంటో ఇప్పుడు అందరికీ అర్థమవుతున్నది. అని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ ను భారత్ కోలుకోలేని విధంగా దెబ్బతీస్తే కానీ పాకిస్తాన్ మేమే గెలిచామని ప్రచారం చేసుకోవడం ప్రపంచ దేశాలన్నీ కూడా పాకిస్తాన్ ఏ విధంగా దెబ్బతిన్నది అన్ని ప్రెస్ మీడియాలు లో రావడం గమనిస్తున్నారు ఇప్పుడు భారత్ అంటే ప్రపంచంలో ఎంత శక్తివంత దేశమో అందరికీ అర్థమయ్యే విధంగా యుద్ధ నీతితో జనన నష్టం జరగకుండా ఆర్మీ సైనికులను కోల్పోకుండా గట్టి బుద్ధి చెప్పడం జరిగింది టర్కీ లో భూకంపం వచ్చినప్పుడు భారీఆస్తి నష్టం నష్టం జరిగినప్పుడు ప్రపంచంలోనే మన భారతదేశం ఆదుకోవడం జరిగింది మన సైనికులు అక్కడికి పోయి అన్ని రకాలుగా ఆదుకుంటే ఇప్పుడు టర్కీ పాకిస్తాన్ కు సపోర్టుగా మన దగ్గర డ్రోన్లకు ఉపయోగపడే సామాగ్రిని కొనుగోలు చేసి అవి తయారుచేసి అవి పాకిస్తాన్ కు ఇవ్వడం అదేవిధంగా యుద్ధ సామాగ్రిని ఇవ్వడం జరిగింది. టర్కీ నుండి మన దేశానికి యాపిల్స్. గ్రానైట్. టూరిజం. చదువుకొనుటకు పోవడం. కొన్ని వేల కోట్ల రూపాయలు ఆదాయం భారత్ నుండి టర్కీ కి వస్తున్నది ఇప్పుడు మన ప్రభుత్వం మరియు ప్రైవేటు వ్యాపార సంస్థలన్నీ కూడా టర్కీ నుంచి దిగుమతులు చేసుకోవడం నిలిపివేయడం జరిగింది. ఇప్పుడు భారత్ అంటే ఏంటో ప్రపంచ దేశాలకు గుర్తుండే విధంగా చేయడం జరిగింది చైనా కూడా మొదటి నుండి మన దేశం పై దురాక్రమనకు కాలు దువ్వుతూ పాకిస్తాన్ కు సపోర్ట్ చేయడం జరుగుతున్నది ఇప్పుడు చైనా నుండి కూడా దిగుమతులను ఆపు చేయాలని భారత్ ప్రజలందరూ కూడా భావిస్తున్నారు అప్పుడే చైనా కు కూడా గట్టి బుద్ధి చెప్పినట్లు అవుతుంది అని ఆయన అన్నారు

## బ్రహ్మంగారిమఠంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం




బ్రహ్మంగారి మఠం మండల కేంద్రం లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్ లో భాగంగా బ్రహ్మంగారిమఠంలోని నాలుగు రోడ్ల కూడలిలో నాయకులు, అధికారులు సమక్షంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేస్తున్న మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి,ఎస్ఆర్ శ్రీనివాసుల రెడ్డి. మరియు సచివాలయం అధికారులు. వారు మాట్లాడుతూ మండలం లోని రోడ్లు, వీదులు మరియు మౌలిక సదుపాయాలు శుభ్రం చేయటానికి,వ్యర్థ పదార్థాలు తొలగించి పరి శుభ్రమైన పర్యావర్ణన్ని కల్పించు కోవాలని ఈ సందర్భంగా వారు తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ నారాయణ, మండల ఉపాధ్యక్షుడు నరసింహ గౌడ్, పూజ శివయ్య యాదవ్, మండల ఏవో మల్లికార్జున,సోమిరెడ్డి పల్లె 1,2 సచివాలయ అధికారులు వైద్య సిబ్బంది. తదితర నాయకులు పాల్గొన్నారు.

## సర్వకాట్ పల్లెకు స్మశానస్థలం కేటాయింపుపై తహసిల్దార్ చొరవ

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండల పరిధిలోని నరవకాట్ పల్లి పంచాయతీ రైల్వే కాలనీకి చెందిన టిడిపి నాయకులు గఫూర్ రెహమాన్ శనివారం నాడు ఒంటిమిట్ట మండల తహసీల్దార్ రమణమ్మ ని కలిసి దీర్ఘ కలికా సమస్య గా ఉన్న నర్వకాట్ పల్లి రైల్వే కాలని గ్రామం లో శనివారం స్మశాన స్థలానికి హద్దులు వేసి, రాళ్లు నాటిం చారు. తాసిల్దార్ చూపిన చదవ అభినందనీ యమని అలాగే 58 సెంట్ల స్థలాన్ని కేటాంచారు చుట్టూ ప్రహరి గోడ నిర్మించుకోవాలని సూచించారు.. పి. యం. ఎ. వై. ఇంటికొరకు దరఖాస్తు చేసుకున్న వారికీ ఇంటి స్థలం కేటాంచడానికి విచారణ చేపట్టారని, త్వరలో హద్దు ధ్రువపత్రాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు ఈ రెండు సమస్యలకు తహసీల్దార్ చొరవ చూపి పరిష్కారం చేసినందుకు తహసీల్దార్ రమణమ్మకుఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడుఎస్. గఫార్ రహిమాన్, ఎస్. సి. సెల్ సభ్యుడు యం. పెద్ద సుబ్బయ్య, యం. వెంకటయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజా భూమి ఒంటిమిట్ట:




ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఒంటిమిట్ట తాసిల్దార్ రవణమ్మ ఎంపీడీవో గౌస్ భాషాలు పిలుపునిచ్చారు ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతి మూడ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు అధికారులు ప్రజలు భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట సమస్యలపై కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రికి కి జగన్ మోహన్ రాజు వినతి

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండల సమస్యలు పరిష్కరించాలని కడప జిల్లా ఇన్చార్జి మంత్రిని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చామర్తి జగన్మోహన్ రాజుతో కలిసి ఒంటిమిట్ట టిడిపి నాయకులు సవితమ్మ కు విజ్ఞప్తి చేశారు కడప జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సవితమ్మ ని పెనుకొండ వారి స్వగృహంలో శనివారం మర్యాదపూర్వకంగా ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల సమస్యల మీద పలు విషయాల మీద చర్చించి కలెక్టర్ కి అలాగే మన జిల్లా ఎస్పీ కి మరియు ఆర్డీవో గారికి కొన్ని సమస్యల మీద మంత్రివర్యులు మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట తెలుగుదేశం నాయకులు గజ్జల నరసింహారెడ్డి ఎస్వి రమణ బొబ్బిలి రాయుడు రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## షేక్ మహ్మద్ అలీకి డాక్టరేట్


ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని జండమాను వీధికి చెందిన షేక్ మహబూబ్ బాషా పెద్ద కుమారుడు షేక్ మహమ్మద్ అలీకి, శనివారం జెఎన్‌టియు అనంతపురంలో కెమిస్ట్రీలో డాక్టరేట్ (పిహెచ్‌డి) లభించింది. విశ్వవిద్యాలయం యొక్క 14వ స్నాతకోత్సవ వేడుకలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ,జెఎన్‌టీయూఏ, అనంతపురం వైస్ చాన్సలర్ హెచ్. సుధర్షన్ రావు ఈ ప్రతిష్టాత్మక గౌరవాన్ని ఆయనకు ప్రదానం చేశారు. ఎల్ సి ఎం ఎస్/ఎంఎస్ ఉపయోగించి ఫార్మాస్యూటికల్ డ్రగ్స్‌లో జెనోటాక్సిక్ ఇంప్యూరిటీస్ గుర్తింపు , పరిమాణీకరణ కోసం విశ్లేషణాత్మక పద్ధతుల అభివృద్ధి వాలిడేషన్ అనే పరిశోధనకు డాక్టోరల్ డిగ్రీ పీహెచ్డీ లభించింది. అనంతపురంలోని జేఎన్టీయూ ఏలో విశిష్ట కెమిస్ట్రీ ప్రొఫెసర్ ఓఎస్డి , వి సి అయిన ప్రొఫెసర్ ఎన్. దేవన్న మార్గదర్శకత్వంలో ఆయన పరిశోధన నిర్వహించారు.ఈ రోజు వరకు, ఈ అధ్యయనానికి సంబంధించిన ఎనిమిది పరిశోధనా పత్రాలు అమెరికన్ కెమికల్ సొసైటీ, టేలర్ ఫ్రాన్సిస్, విలే, ,మెడికల్ గ్యాస్ రీసెర్చ్ వంటి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురించబడ్డాయి. ఈ పరిశోధనా థీసిస్‌ను ఆయన దివంగత తండ్రి షేక్ మహబూబ్ బాషా గౌరవార్థం ఆయనకు అంకితం చేశారు. డాక్టర్ అలీ తల్లి షేక్ జరీనా తన కొడుకు సాధించిన విజయానికి అపారమైన ఆనందాన్ని వ్యక్తం చేయగా, కుటుంబ సభ్యులు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.ఈ అద్భుతమై న విజయాన్ని పురస్కరించుకుని, అతని తల్లి షేక్ జరీనాబీ భార్య నజియా సుల్తానాబీ కుమార్తె షిజాన్ , కుమారుడు షహబాజ్ అపారమైన ఆనందాన్ని వ్యక్తం చేశారు. వారి హృదయపూర్వక అభినంద నలు తెల్లిపారు.

## నిర్వాసితులు కోరుకున్న చోట పునరావాసం కల్పించాలి.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మెజారిటీ నిర్వాసితులు కోరుకున్న చోట పునరావాసం కల్పించాలని కోరుతూ మండల ప్రజా ప్రతినిధులు శనివారం తహసిల్దార్ సరస్వతి కి వినతి పత్రం అందించాలి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనేతర నిర్వాసితులకు తూర్పు గోదావరి జిల్లా గోకవరం, కోరుకొండ, రాజా నగరం పరిసర ప్రాంతాలలో పునరావాసం కల్పించాలని కోరారు. నిర్వాసితులు కోరుకున్న చోట, పునరావాసం ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గ్రామ సభలు పెట్టి తీర్మానం చేయాలని సూచించారు. ప్రభుత్వం ఖర్చులతో నిర్వాసితులను స్తాలాలు చూపించేందుకు వారే తీసుకు వెళ్లాలని కోరారు. అక్కడి రైతులతో మాట్లాడి సర్వంత్యాగంచేస్తున్న నిర్వాసితులకు అన్నీ విధాలుగా న్యాయం చేయాలని అన్నారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో బొడ్డు సత్యనారాయణ, వైస్ ఏం.పి.పి ముత్యాల భవాని, చినమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు, వడ్డిగూడెం సర్పంచ్ సోడి నరసమ్మ, రాజుపేట సర్పంచ్ వద్దానపు శారద, ఉప సర్పంచ్ ముంజపు రాము, ముత్యాల గౌతమ్, చిన రాజారావు, కోటం జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేపు పట్టణంలో తిరంగా ర్యాలీ

### ర్యాలీని విజయవంతం చేయండి మాజీ ఎమ్మెల్సీ

ప్రజాభూమి, పులివెందుల



సోమవారం సాయంత్రం 5.00 గంటలకుపాత బస్ స్టాండ్ నుంచి పూల అంగళ్ల సర్కిల్ వరకు భారత సైన్యానికి సంఘీభావంగా జరిగే తిరంగా ర్యాలీలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) శనివారం ఒక ప్రక టనలోపిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ర్యాలీలో పులివెందుల ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి నియోజకవర్గ స్థాయిలోని స్థానిక సంస్థలప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొని ర్యాలీని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. మన దేశం కోసం, మనకోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల కోసం ఈ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

ప్రజాభూమి, పులివెందుల



ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, బి.జె. పి.నాయకులు శశి భూషణ్ రెడ్డి లు అన్నారు. శనివారం పట్టణంలోని భాకరాపురంలో అర్బన్ హెల్త్ సెంటర్లోఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణాంధ్రా బీట్ ది హిట్ కార్య క్రమాన్ని మున్సిపల్ కమిషనర్ డి రాముడు, మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ లు రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా,బి.జె. పి.నాయకులు శశి భూషణ్ రెడ్డి లతో కలిసి నిర్వహించారు.ముందుగా మొక్కలు నాటి అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన చలివేంద్రము ను ప్రారంభించారు.అనంతరం మానవ హారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు చీపుర్లు చేతబట్టి రోడ్డును శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వడదెబ్బ తగలకుండా ఎండాకాలంలో ఎక్కువ నీటిని తాగాలని, సూర్య కిరణాలు మీద పడకుండా గొడుగులు ఉపయోగించాలని, చక్కెర పానీయా లను నివారించాలని, నీడలో విశ్రాంతి తీసుకోవాల ని పేర్కొన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ వినియోగాన్ని ఆపాలని, ప్లాస్టిక్ వాడకం వలన మన భూమి కాలుష్యం అవుతుందని, ప్లాస్టిక్ రహిత సమాజా న్ని నిర్మించాలని ప్రజలందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ చంద్రమౌళి,వార్డు సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది,మరియు ఏ.ఎన్.ఎమ్.లు పాల్గొన్నారు.

## సగిలి బసిరెడ్డి నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణం లోని సగిలి బసిరెడ్డి (79 సంవత్సరాలు) శనివారం మరణించడంతో ఆయన కుమారులు శ్రీధర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, కోడళ్ళు అనిత, శిరీష, మనవళ్లు, మనవరాళ్లు యశ్వంత్, శ్రీనిజ, కౌశిక్, తన్వి లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని నివాసం నందు పార్థివ దేహం నుండి సేకరించిన కార్నియా లను మునిసిపల్ ఇన్ ఛార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ,మృతుని కుటుంబ సభ్యుల చేతులమీదుగా సేకరించిన కార్నియా లను నేత్ర సేకరణ కేంద్రం సిబ్బందికి అందివ్వడం తో వారు ఆ కార్నియా లను హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది.ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు మాట్లాడుతూ అన్ని దానాలకన్నా అంధుల కు చూపు ఇచ్చే నేత్రదానం గొప్పది, వెల కట్టలేనిది అని, కావున కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు ఎవరు మరణించిన, మనిషి మరణానంతరం మట్టి లో కలసి పోయే నేత్రాలు దానం చేసేందుకు నేత్రదానం పై అవగాహన కలిగి 9966609364 లేదా 7093204537 లకు సమాచారం ఇస్తే చాలు పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియా లను సేకరించడం జరుగుతుంది అన్నా రు.ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ వైయస్ ప్రమీలమ్మ,పుర ప్రముఖులు వైయస్ మదన్ మెహన్ రెడ్డి, వైయస్ ప్రతాప్ రెడ్డి, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### క్రికెట్ మ్యాచ్ టాస్ వేసి ప్రారంభించిన మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించా లని విద్యార్థులు గెలుపు ఓటమిలను స్ఫూర్తిగా తీసుకోవాలని పులివెందుల మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి అన్నారు.పట్టణం లోని రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న వైయస్సార్ క్రికెట్ స్టేడియంలో వైయస్ అభిషేక్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, ఓ తూరు రసూల్,ఆరవ రోజు జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ ను టాస్ వేసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడు తూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమే అన్నారు. విన్నర్స్ కు 60000, రన్నర్స్ 30000, మూడో బహుమతి 10000 నాలుగో బహుమతి 5000 ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టీం ఆర్గనైజర్స్ శ్రవణ్ రెడ్డి, చిన్నా, సుమంత్, చెన్నయ్య,మహేష్ , వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని రేషన్ షాపు డీలర్లతో సమీక్ష సమావేశం

### నిర్వహించిన ఎమ్మెల్యే పులివర్తినాని ..!

ప్రజా భూమి, చంద్రగిరి:



చంద్రగిరి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో, మండలంలోని రేషన్ షాపు డీలర్లతో, ఎమ్మెల్యే పులివర్తి నాని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమాదేశంలో ప్రతి రేషన్ డీలర్ ను పేరు పేరున పరిచయం చేసుకున్నారు.

గత వైసిపి ప్రభుత్వం లో జరిగిన తప్పిదాలను రేషన్ షాప్ డీలర్లు పునరావృతం చేయకండి. రేషన్ షాప్ డీలర్లకు ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురండి.

మండలం లో రేషన్ డీలర్లు కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీనివల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. డీలర్ల తప్పుల కారణముగా ప్రజలు ప్రభుత్వాని నిందిస్తున్నారని, దీని వల్ల ప్రభుత్వనికి చెడ్డపేరు వస్తుందని అన్నారు.రేషన్ షాపు డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి కార్డుదారునికి రేషన్ అందేలా చూడాలి.

రేషన్ షాప్ ముందు ప్రజలు వేచి ఉండకుండా, రేషన్ ఇచ్చే సమయాన్ని ప్రజలకు తెలియజేయాలి.రేషన్ షాపు డీలర్ల సమస్యలను తెలుసుకొని, సి ఎస్ డి టి గంగయ్య ముందు వారి సమస్యను త్వరగా పరిష్కరించాల్సిందిగాఆదేశించారు. బయట కార్డులు కారణముగా బియ్యం కొరత ఏర్పాడుతుందని డీలర్లు తెలిపారు. ఎమ్మార్వో మరియు సిఎస్ డి టిలతో అక్కడికక్కడే మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. వచ్చే నెల నుండి స్టాక్ పెంచాలని, స్థానికులకు ప్రధాన్యాత ఇచ్చి ఆ తర్వాత బయట కార్డులకు బియ్యం పంపిణి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రతి మూడు లేదా 6 నెలలకు ఒకసారి రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహిస్తామని, సమస్యలను తెలియజేయవచ్చని ఎమ్మెల్యే తెలిపారు.ముందుగా సమాచారం ఇచ్చినప్పటికీ సమావేశానికి హాజరు కాని వారు తగిన కారణాలు తెలపాలని లేకుంటే వారి స్థానంలో వేరే వారిని నియమిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ప్రజల విషయంలో అలసత్వం నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరామ సుబ్బయ్య ,పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు,గౌస్ బాషా,మండల రెవెన్యూ అధికారులు,రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## నిజాయితీకి పట్టం కట్టిన కూటమి ప్రభుత్వం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



నిజాయితీకి కూటమి ప్రభుత్వం పట్టం కట్టిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ గా చోళ్ళ బొజ్జిరెడ్డిని నియమించారని, జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ అన్నారు. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ గా చోళ్ళ బొజ్జిరెడ్డిని నియమించిన సందర్భంగా, రంపచోడవరం లోని ఆయన నివాసంలో జనసేనపార్టీ వి.ఆర్.పురం మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మరియు నాయకులు సినివారం ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు భారతీయ జనతాపార్టీకి ఎన్నో సేవలు అందించారని, మీ సేవలకు, మీనిజాయితీకి కూటమి ప్రభుత్వం అద్భుతమైన అవకాశం కల్పించారని స్పష్టంచేశారు. ఆస్తులు లేవు, అతి సాధారణమైన జీవితం, పార్టీ కమిట్మెంట్లో అద్భుత ప్రతిభ, పార్టీ నిర్మాణం కోసం నిరంతరాయంగా సేవలు, రాష్ట్ర పార్టీ దృష్టిలో మచ్చలేని నాయకుడిగా మంచి పేరు ప్రతిష్టలు, ఆవిధంగా రాష్ట్ర ఎస్.టి,చైర్మెన్ పదవి వరించిదని ఆయన తెలిపారు.

ఈకార్యక్రమంలో జనసేన పార్టీ కూనవరం మండల అధ్యక్షుడు దాసరి నరేంద్ర కుమార్, ఎటపాక మండల అధ్యక్షులు మారాసు గంగాధర్, మారేడుమిల్లి మండల అధ్యక్షులు మళ్ల దుర్గాప్రసాద్, దేవీపట్నం మండల అధ్యక్షులు చారపు వెంకటరాయుడు, శ్రీరామ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలు వ్యక్తులతో రైతులతోమట్టి మాఫియా తో బారసారాలు సాగిస్తున్న అధికారులు

**- ఎవరు గొడవపడడానికి వీల్లేదు అంతా సమానంగా సాగుతది.**

**- రైతులకు సర్ది చెబుతున్న అధికారులు**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పిఠాపురం నియోజకవర్గం లో పిఠాపురం మండలం ఎస్.కె మాఫియా చావడి చెరువులో మట్టి తవ్వకాల్లో మట్టి మాఫియాతో రైతులతో బేరసారాలు సాగిస్తున్న అంతా సమానంగా సాగుతది ఎవరో గొడవ పడకండి. కాకినాడ జిల్లా ఆర్డీవో, పిఠాపురం పాడా పీడి, మరో కొంతమంది ఉన్నతాధికారులు ఎఫ్.కె పాలెం పాపిడి దొడ్డు చెరువులో మట్టి తవ్వకాలపై పిఠాపురం ఎంపీడీవో కార్యాలయంలో రైతులు, ఇటుకు బట్టీ వ్యాపారులతో సమీక్ష..సమీక్షలో పాల్గొన్న రైతులకు, ఇటుక బట్టీల వ్యాపారులకు మధ్య సయోధ్య కుదిర్చేందుకు విశ్వప్రయత్నాలు చేసిన అధికారులు.సమీక్ష సమయంలో వీడియోలు తీయొద్దంటూ మీడియాపై ఆంక్షలు విధించిన ఉన్నతాధికారులు.సుమారు గంటకు పైగా సమీక్ష నిర్వహించినప్పటికీ మట్టి తవ్వకాలకు అంగీకరించని రైతులు.అధికారుల సమక్షంలోనే భట్టి వ్యాపారులకు, రైతులకు మధ్య వాగ్వాదం.మట్టి తవ్వకాలు జరుగుతే ఊరుకోమంటున్న రైతులు, మట్టి తవ్వి తీరతానంటున్న బట్టి వ్యాపారులు.సమీక్ష అనంతరం మీడియాకు వివరణ ఇచ్చేందుకు మొఖం చాటేసిన పిఠాపురం పాడా పీడి, కాకినాడ జిల్లా ఆర్డీవో.

ప్రజాభూమి



## టిడిపి నేతల ఆధ్వర్యంలో చింతగుంట్లలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలంలో ఎండ తీవ్రతల కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కూటమి ఆధ్వర్యంలో. చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం మండలం చింతగుంట్ల గ్రామంలో టిడిపి నేతల ఆధ్వర్యంలో ఉచిత చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండవేడికి నీటి కొరత లేకుండా ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రజలు హర్షం వ్యక్తపరుస్తున్నారు

## హాండ్స్ ఆఫ్ కంఫాషన్ సొసైటీ ఆధ్వర్యంలో వీధి నాటకముల ద్వార హెచ్.ఐ.వి /ఎయిడ్స్'పై అవగాహన

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ప్రకాశం వారు కళాజాతర బృందాలను ప్రారంభించడం జరిగింది. స్థానిక హాండ్స్ ఆఫ్ కంఫాషన్ సొసైటీ (పి .యు ఆధ్వర్యంలో ప్రసాద్ బాబు కళాజాత బృందం స్థానిక గడియార స్థంభం సెంటర్'లో వీధి నాటకము ప్రదర్శించి హెచ్.ఐ.వి /ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు అనే విషయంపై అవగాహన కల్పించడం జరిగింది. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రతలు తీసుకోవాలి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలిసి జీవించాలి అని తెలియజేస్తూ కళా జాత బృందం వివరించింది. హెచ్.ఐ.వి /ఎయిడ్స్- క్షయ వ్యాధి సంబంధం గురించి, హెచ్.ఐ.వి ఉన్న గర్భిణి నుంచి బిడ్డకు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సుఖవ్యాధులు మరియు చికిత్స గురించి, కండోమ్ యొక్కఉపయోగం గురించి తెలిపారు. ఈ సందర్భంగా హెచ్.ఐ.వి పరీక్ష అన్ని ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా చేస్తారని , వ్యాధి ఉన్న వారు ఏ.ఆర్.టి కేంద్రాల ద్వారా ఇచ్చే మందులు క్రమం తప్పకుండా వాడినట్లయితే జీవిత కాలాన్ని పెంచుకోవచ్చని చెప్పడంజరిగింది. ఈకార్యక్రమమలో స్థానిక హాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రివెన్షన్ యూనిట్ ఎన్జీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.ఆనంద్ బెంజిమెన్, ప్రకాశం జిల్లా సిపిఎం పి.కిరణ్, డి.ఎస్.ఆర్.సి. వెంకట్, స్టాఫ్ పి.ఎం.కె.విజయ కుమారి, సి.బి.ఓ. ప్రెసిడెంట్ అలియా భాను, ఏ.ఎన్.ఎం. విజయకుమరి, షబానా, రేణుకా, కళాజాత బృందం వారు, స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది.

## దేశం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సైన్యానికి కృతజ్ఞతలు

### బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు జనుమాల నాగయ్య

ప్రజాభూమి,మార్కాపురం



మార్కాపురం దేశ సరిహద్దుల్లో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పహారకాస్తున్న భారత సైన్యానికి పాదాభివందనం అని బహుజన సైన్యం అధ్యక్షులు జనుమాల నాగయ్య శనివారం న ఒక ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా జనుమాల నాగయ్య మాట్లాడుతూ మనం ప్రశాంతంగా ధైర్యంగా నిద్రిస్తున్నామంటే సరిహద్దుల్లో సైన్యం ఎండా వాన నిద్ర అనే తారతమ్యం లేకుండా ఉండబట్టే మనం హాయిగా జీవిస్తున్నామని తెలిపారు.. సైన్యం చేస్తున్న త్యాగం ఎవరు కూడా వెలకట్టలేనిది అని కొనియాడారు..మనకోసం సర్వ త్యాగాలతో తమ ప్రాణాలు సైతం తృణప్రాయంగా వదిలి మన ప్రాణాలను కాపాడుతున్న సైన్యానికి ఎన్ని జన్మలు ఎత్తినా మీ ఋణం తీర్చుకోలేనిది అన్నారు.సైనికులకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు

## స్వచ్ఛంద్ర-స్వర్ణాంధ్ర చెప్పడం తప్ప ఆచరణ శూన్యం

### - కాంగ్రెస్ నేతలు డా.ఎన్ తులసిరెడ్డి, ధృవకుమార్ రెడ్డి

### - పారిశుధ్యంపై దృష్టి సారించి, రోగాల బారి నుంచి ప్రజలను కాపాడండి

ప్రజాభూమి, వేంపల్లె



స్వచ్ఛంద్ర-స్వర్ణాంధ్ర చెప్పడం తప్ప ఆచరణ మాత్రం శూన్యమని, వేంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో ఎక్కడా చూసినా పారిశుధ్యం అధ్వానంగా మారి ఉందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధృవకుమార్ రెడ్డి లు ధ్వజమెత్తారు. శనివారం వేంపల్లెలోని వివిధ ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు చెత్త, మురికి కాలువలు శుభ్రం చేస్తూ స్వచ్ఛంద పారిశుధ్య కార్యక్రమం ద్వారా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేంపల్లె గ్రామ మేజర్ పంచాయతీలో దాదాపు 50 వేలకు పైగా జనాభా ఉందన్నారు. గత కొంత కాలంగా పారిశుధ్యం పడకేసి అధ్వానంగా తయారైందన్నారు. కాంట్రాక్ట్ పారిశుధ్య సిబ్బందికి ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం వల్ల తమ విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదన్నారు. దీంతో మురుగు నీటి కాలువలు చెత్త చెదారంతో పూడి పోయి ఉన్నట్లు తెలిపారు. రోడ్లపై చెత్త చెదారం పేరుకుపోయి చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. పందులు, కుక్కలు, ఆవులు, దోమలతో ప్రజలు సహజీవనం గడుపుతున్నారని, మలేరియా, డెంగ్యూ, అతిసార, టైఫాయిడ్ తదితర అంటు వ్యాధులు విజృంభించాయని విమర్శించారు. పంచాయతీకి ప్రధాన ఆదాయ వనరైన మార్కెట్ టెండర్ గడువు ముగిసిందన్నారు. మళ్లీ టెండర్ వేయలేదని, అపరిశుభ్ర వాతావరణంలో దుమ్ము, ధూళితో మార్కెట్ ప్రాంతం ఉందన్నారు. అలాగే రూ. 1.40 కోట్లతో నిర్మించిన రైతు బజార్, శాఖల మధ్య సమన్వయం లేక ప్రారంభానికి నోచుకోలేదన్నారు. పారిశుధ్యంపై దృష్టి సారించి, ప్రజలను రోగాల బారి నుంచి కాపాడాలని, కాంట్రాక్ట్ పారిశుధ్య సిబ్బందికి జీతాలు చెల్లించాలని, విధులను సక్రమంగా నిర్వర్తింప చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, మండల అధ్యక్షుడు రామకృష్ణ, రామాంజనేయ రెడ్డి, మహబూబ్ బాషా, వెంకటేష్, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రి, వేమయ్య, వేమ రాజా, నాగరాజు, రమణ, వినయ్, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ పై భారత్ సైనికులు సాధించిన విజయానికి ర్యాలీ

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పాకిస్తాన్ పై భారత్ సైనికులు సాధించిన విజయానికి కడపలో ఎన్డీఏ కూటమి పార్టీలు కోటిరెడ్డి సర్కిల్ నుంచి 7 రోడ్ల సర్కిల్ వరకు తిరంగా ర్యాలీ కార్యక్రమానికి హాజరైన పోరుమామిళ్ల బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారోజు రమణాచారి అసెంబ్లీ కో కన్వీనర్ పల్లంశెట్టి పందరి పోరుమామిళ్ల బీజేపీ మండల అధ్యక్షుడు నారిసెట్టి నాగేంద్ర మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకురాలు శ్రీమతి షకీలా బేగం జనసేన మండల నాయకులు తమ్మిశెట్టి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నాయకులతో కలసి తిరంగా ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

ప్రజాభూమి, చంద్రగిరి:





చంద్రగిరిలో కూటమి నాయకులతో కలిసి శనివారం భారీగా తిరంగా ర్యాలీ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని చంద్రగిరి బైపాస్ రోడ్డునందు గల శ్రీనాగాలమ్మ గుడి వద్ద నుండి చంద్రగిరి బస్టాండ్ లోని టవర్ క్లాక్ వరకు, త్రివిధ దళాల పరాక్రమాన్ని కీర్తిస్తూ, దేశం కోసం-మేము సైతం అనే నినాదంతో, జాతీయ పతాకాలనుచేత పట్టి తెలుగుదేశం,బిజెపి, జనసేన నాయకులతో పాటు నగరవాసులు పెద్ద ఎత్తున ర్యాలీలోపాల్గొన్నారు. ఈ సందర్భము గా పులివర్తి నాని సైనిక దళాలకు సెల్యూట్ చేస్తూ,ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని, పాకిస్థాన్ నుంచి దేశాన్ని రక్షించడంలో అమరులైన, వీర జవానులకు శ్రద్ధాంజలి ఘటించారు.ఉగ్రవాదులు మన దేశం వైపు, కన్నెత్తి చూడకుండా చెయ్యాలనే, సంకల్పంతో త్రివిధ దళాలు వారిపై పోరాటం చేశాయన్నారు.ఈ పోరాటంలో మురళి నాయక్ లాంటివారు వీర మరణం పొందారు.మురళి నాయక్ దేశం కోసం ప్రాణాలు ఇచ్చారు.అలాంటి వారిని మనము గుర్తుపెట్టుకోవాలి.యువతకు మురళి నాయక్ లాంటి వారు స్ఫూర్తి కావాలి.చనిపోతేజవాన్ మురళి నాయక్ లా చనిపోవాలని, దేశం కోసం వీరమరణం పొందిన ఆయన ఆత్మకు శాంతి కలగాలని, కోరుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలుతో పాటు మండల నాయకులు పల్లి నేని సుబ్రహ్మణ్యం నాయుడు,రమేష్ రెడ్డి,గౌస్ బాష,ప్రవీణ్ రాయల్,శివ కోటిరెడ్డి,గిరిధర్ రెడ్డి,ధనంజయ రెడ్డి,వెంకట ముని,తపసి మురళి రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,గోపీనాథ్ ,శంకర్,తులసి రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి,మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,డాక్టర్ వాసు,సంగీత విశ్వనాథం, సునీల్, మన్సూర్,రాజారాయల్,మునిరత్నం రాయల్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శనీశ్వరాలయంలో ఘనంగా వార్షికోత్సవాలు : వైభవంగా ముని వాహన సేవ

ప్రజా భూమి,రామచంద్రపురం





రామచంద్రపురం మండలం రాయలచెరువు పంచాయితీ ఛాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ శనీశ్వరాలయంలో నాల్గవ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం రెండవ రోజు ఉదయం శ్రీ శనీశ్వర స్వామివారిని సుప్రభాతంతో మేల్కొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి తైలాభిషేకం, పెరుగు పాలు తేనె సుగంధద్రవ్యాలతో పంచామృత అభిషేకం చేశారు. చండీ హెూమం, శని నివారణ హెూమం, నవగ్రహ దోష నివారణ హెూమం చేశారు. అనంతరం ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్య శర్మ, ఆధ్వర్యంలో సామాజిక సమర సత వేదిక తిరుపత అధ్యక్షులు అడ్వకేట్ లీలాకృష్ణ సమన్వయంతో మునివాహన సేవ వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీ మాతంగా మహాపీఠాధిపతి శ్రీ మాతంగ నందగిరి స్వామివారిని శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారి ఆలయం నుంచి మంగళ వాయిద్యాలు, మేళ తాళాలు, నడుమ పూర్ణకుంభంతో ఆలయానికి స్వాగతం పలికారు ఆలయానికి విచ్చేసిన పీఠాధిపతులకు శ్రీ శనీశ్వర స్వామి ఆలయ ధర్మాధికారి దంపతులు పాద పూజ చేసి గురు ఆశీర్వాదం తీసుకున్నారు.. అనంతరం ముని వాహన సేవ అంటే మహా భక్తున్ని భగవంతునిగా పూజించి ఊరేగించడం చేయడం. పీఠాధిపతులను ఆలయ ధర్మాధికారి భుజస్కందాలపై ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయ ప్రదక్షణ చేసి శ్రీ శనీశ్వర స్వామి వారి కి ప్రత్యేక పూజలు చేసి దర్శనం చేయించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ఉపదేశిస్తూ భగవంతుడు అందరికీ సమానమే , మనిషిలో అహంకారాన్ని నివృత్తి చేసి భక్తి మార్గం వైపు తీసుకువెళ్లడమే ముని వాహన సేవ అన్నారు. 1925 సంవత్సరంలో జరిగిన ముని వాహన సేవ 100 సంవత్సరాల అనంతరం శ్రీ మాతాంగి పరమేశ్వరి అనుగ్రహంతో శ్రీ శనీశ్వర క్షేత్రంలో జరగడం ఆ పరమేశ్వరుని సంకల్పమని తెలిపారు. ఇంతటి మహెూత్తమ కార్యక్రమంలో ఆలయ ధర్మాధికారి సుబ్రహ్మణ్య శర్మ సంకల్పంతో ఈ మునివాహన సేవా నాకు చేయడం భగవత్ సంకల్పమని ఇంతటి మహెూన్నత భక్తి కార్యక్రమానికి అంకురార్ప జరిగిన ఈ మహాక్షేత్రం ప్రసిద్ధి క్షేత్రంగా విరజిల్లుతుందని వర్ణించారు. ఈ శ్రీ శనేశ్వర ఆలయమును సందర్శించిన భక్తుల జన్మ సార్థకమవుతుందన్నారు. ఇలాంటి అత్యంత ప్రాచీనమైన ఆచారం దైవసంకల్పంతోనే జరుగుతాయన్నారు. ఆలయానికి వచ్చిన విశేష మంది భక్తి జనాలను ఆశీర్వదించారు. మహిళా భక్తులను సుహాసిని పూజతో పూజించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన సనాతన ధర్మం హిందుత్వం కార్యక్రమాలలో పలువురు ప్రసంగించారు.ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన వితనాల కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జాతీయ కన్వీనర్ కే శ్యాం ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు కే మన్మధరావు, మండల విద్యాధికారి ఎం శంకరయ్య, సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ కొండూరు వెంకటరమణారెడ్డి, సహ కన్వీనర్ బోడి రెడ్డి దామోదర్ రెడ్డి, మహిళా కన్వీనర్ కీర్తి పార్టీ, క్రికెట్ కిరణ్, ఎం హిమాచల్ రెడ్డి, శ్రీ మాతంగ పీఠాధిపతి శిశు బృందం, ఆలయ నిర్వాహకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి వసంతోత్సవాలు ప్రారంభం..!

ప్రజాభూమి, చంద్రగిరి:



శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక వసంతోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం స్వామివారిని వసంత మండపానికి వేంచేపు చేసి ఆస్థానం నిర్వహించారు.

మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు శ్రీ భూ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనాలతో అభిషేకం చేశారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఈ వసంతోత్సవాలు 19వ తేదీవరకుజరుగనున్నాయినేడు స్వర్ణరథోత్సవం..మే 18వ తేదీ ఆదివారం సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు స్వర్ణ రథోత్సవం కన్నుల పండుగగా జరుగనుంది. వసంతోత్సవాల కారణంగా ఆలయంలో నిత్యకల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ ముని రాజా, టెంపుల్ ఇన్స్పెక్టర్ ముని కుమార్, ఆలయ అర్చకులు , విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## పచ్చిమిర్చి కి గిట్టుబాటు ధరలు ఎక్కడ ?

### పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు

### అప్పుల ఊబిలో పచ్చిమిర్చి రైతన్న

### పచ్చిమిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాభూమి, పులివెందుల



మండలం పరిధిలోని నల్లగొండవారి పల్లె, అంబకప ల్లె, నల్లపురెడ్డి పల్లె, ఎర్రబల్లి, కొత్తపల్లె,తదితర గ్రామాలలో పచ్చిమిర్చి రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాలేదని, నల్లగొండ వారి పల్లె మిర్చి రైతు చిన్న వెంగముని తదితర రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 53 కిలోల పచ్చిమిర్చి మూట 500రూపాయలు దళారులు కొంటున్నారని రైతన్న అంటు న్నారు. పచ్చిమిర్చి కోసేందుకు వచ్చిన కూలొళ్ళకే డబ్బులు సరిపోలేదని పదిమంది కూలోల్లు మిరప కాయలు పోస్తే 4000 రూపాయ లు ఖర్చు వస్తుందని, పది మూటలు అమ్మితే 5000 రూపాయలు వస్తుందని, కూలోళ్లను ఆటోల తోట దగ్గరకు తీసుకువెళ్లి తీసుకొచ్చేందుకు ఆటో బాడిగా వస్తుందని అదనంగా వేయి రూపాయలు రైతన్నలే భరించవలసి వస్తుందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు దాదాపు రెండు లక్షల రూపాయలు ఖర్చవుతుందని రైతన్నలు అంటున్నారు.పట్టణాలలో కిలో 20 రూపాయలు 30 రూపాయలు 40 రూపాయలు అమ్ముతున్నారని తోటల దగ్గర మాత్రం దళారులు రైతుల వద్ద కిలో 10 రూపాయలతో కొంటున్నారని రైతన్న అంటున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా రావడంలేదని వారంటున్నారు. 15 రోజుల కిందట కొద్దిగా రేటు ఉన్నప్పుడు రైతులకు కొంత ఊరట కలిగిందని ఉన్నట్టుండి మార్కెట్లో పచ్చిమిర్చి ధర పడిపోవడంతో రైతన్న అప్పులు ఊబిలోకి కూ రకపోయే పరిస్థితి నెలకొనిందని రైతన్న అంటున్నా రు. పచ్చిమిర్చి కోస్తే కూలి డబ్బులు ఎక్కువ అవుతాయని రైతన్న కాయలతోనే తోటలో అలానే వదిలేయాల్సిన పరిస్థితి నెలకొనిందని రైతన్న అంటున్నాడు. పచ్చిమిరప మొదటి కోత కావడం తో నష్టం వచ్చిన పరవాలేదని రైతులు కాయలను కోయిస్తున్నారు. ఈ మిరపకాయలు కోసే బదులు తోటలో అలానే పల్టర్ కొడితే భూమి సారవంతం అవుతుందని రైతన్న అంటున్నారు. పచ్చిమిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## రేపటి నుంచి గండి క్షేత్రంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు

### - గండి ఆలయ పాలక మండలి ఛైర్మన్ కావలి కృష్ణతేజ

ప్రజాభూమి, చక్రాయపేట



రాయలసీమ జిల్లాలలోనే పవిత్ర పుణ్య క్షేత్రమైన గండిక్షేత్రంలో రేపు సోమవారం నుంచి నాలుగు రోజుల పాటు హనుమాన్ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు గండి ఆలయ పాలక మండలి ఛైర్మన్ కావలి కృష్ణతేజ, ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య లు తెలిపారు.

గండి దేవస్థానం ఛైర్మన్ కావలి కృష్ణతేజ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు కల్పించామని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా భక్తులకు చలువ పందిల్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులకు క్యూ లైన్లలో ఉన్నప్పుడు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాలంటీర్ల ను నియమించామని తెలిపారు. స్వచ్ఛమైన మినరల్ తాగునీటి తో పాటు భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులకు ఎలాంటి అవసరమున్న పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది అందుబాటులో ఉంటామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకోవాలని ఛైర్మన్ కావలి కృష్ణతేజ పిలుపునిచ్చారు. గండిక్షేత్రంలో ప్రవహిస్తున్న పాపాగ్ని నదిలో స్నానాలు చేసి శ్రీ వీరాంజనేయ స్వామి ని దర్శించుకుంటే సకల పాపాలు తొలిగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677